నవతెలంగాణ 1
రంగారెడ్డి - వికారాబాద్
శుక్రవారం 27 జనవరి 2023

బీసీ సంఘం జిల్లా అధ్యక్షులుగా చంద్రశేఖర్‌గౌడ్ నియామకం



నవతెలంగాణ-గండిపేట్

రంగారెడ్డి జిల్లా బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులుగా వి.చంద్రశేఖర్‌గౌడ్‌ను నియమించారు. గురువారం గణతంత్ర దినోత్సవాన్ని పురష్కరించుకుని బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి నాగేందర్‌గౌడ్ సమక్షంలో రాష్ట్ర హోం మంత్రి మహమూద్ అలీని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులుగా తనకు బాధ్యత అప్పగించినందుకు సీఎం కేసీఆర్‌కు, మంత్రి కేటీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. బీసీల సంక్షేమ కోసం తమవంతు కృషి చేస్తామన్నారు. ప్రభుత్వ అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకాన్ని బీసీలకు అందే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, తదితరులు పాల్గొన్నారు.





ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

- జాతీయ జెండా ఆవిష్కరించిన రంగారెడ్డి జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్
- పోలీసుల గౌరవవందనం స్వీకరించిన కలెక్టర్
- జిల్లా ప్రగతిపై ప్రసంగం
- అనంతరం ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేత
- ఆలకరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

నవతెలంగాణ- రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

గణతంత్ర దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. 74వ భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని రంగారెడ్డి సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. నూతన జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మొదటిసారి జరిగిన గణతంత్ర వేడుకలు అట్టహాసంగా జరిగింది. జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా వివిధ పాఠశాలల నుంచి వచ్చిన విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు చేశారు. అంతకుముందు గణతంత్ర దినోత్సవం, జిల్లా ప్రగతిపై జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్ మాట్లాడారు. యావత్ భారతదేశం ఆనందోత్సాహాలతో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి గణతంత్ర దినోత్సవ పర్వదినాన్ని జరుపుకుంటున్నదన్నారు. నవభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని అమలు చేసుకొంటూ సామాజిక న్యాయం అభివృద్ధికి బాటలు వేసుకొన్నాం. ప్రణాళికలు రచించుకుని ప్రగతి మార్గంలో పయనిస్తున్నాం. సంక్షేమం, అభివృద్ధి విషయంలో రాష్ట్ర



ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుంటోందన్నారు.

రైతు బంధు, రైతుబీమాతో రైతు కుటుంబాలకు భరోసా

రైతుబంధు పథకం ద్వారా ప్రతి రైతుకూ పెట్టుబడి సాయం అందుతుందని, ఈ ఏడాది వానకాలం 3 లక్షల 4 వేల 617 మంది రైతులకు ఖాతాల్లో రూ.3 వందల 44 కోట్లు, యాసంగిలో ఇప్పటి వరకు 2 లక్షల 92 వేల 415 మంది రైతుల ఖాతాల్లో రూ. 2 వందల 90 కోట్లు జమ చేసినట్టు తెలిపారు. రైతుబీమాతో 2022-23 ఆర్థిక ఏడాది 373 రైతు మరణాలు నమోదు కాగా 295 మంది కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున రూ. 14 కోట్ల 75 లక్షల సాయం అందజేస్తామని తెలిపారు.

దళితుల సాధికారతకు కృషి

అణగారిన దళిత జాతి సమగ్ర అభ్యున్నతే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం విప్లవాత్మకమైన దళిత బంధు పథకాన్ని అమల్లోకి తెచ్చింది. యావత్తు దళిత జాతి స్వశక్తితో, స్వావలంభనతో జీవించాలని సంకల్పంతో ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోంది. జిల్లాలో 8 నియోజకవర్గాలలో 697 మంది లబ్దిదారులకు రూ. 69 కోట్ల 70లక్షల యూనిట్లను అందజేశాం.

భూ రికార్డుల్లో పారదర్శకత

రాష్ట్ర ప్రభుత్వం భూ రికార్డులను ప్రక్షాళన చేసి



రైతులకు కొత్త పాస్ పుస్తకాలను అందించింది. భూ రికార్డులో పారదర్శకత కోసం ధరణి పోర్టల్‌ను రూపొందించాం. జిల్లాలో భూ సంబంధిత లావాదేవీలకు సంబంధించి లక్ష 97 వేల 947 దరఖాస్తులు రాగా లక్ష 2 వేల 575 దరఖాస్తులను ఆమోదించి, 80 వేల 209 దరఖాస్తులను తిరస్కరించాం.

అంధత్వ రహిత తెలంగాణే ధ్యేయంగా కంటి వెలుగు

అంధత్వ రహిత తెలంగాణే ధ్యేయంగా కంటి వెలుగు రెండవ విడత కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టింది. ప్రజల్లో చైతన్యం కలిగించి కంటి పరీక్షలను నిర్వహిస్తాం. ఉచితంగా అద్దాలు, మందులు ఇవ్వడంతో పాటు, అవసరమైన వారికి శస్త్ర చికిత్సలు కూడా చేయిస్తాం.

పరిశ్రమల వెల్లువ

జిల్లాలో ఇప్పటి వరకు టీఎస్ ఐపాస్ ద్వారా 1,607 పరిశ్రమలు దరఖాస్తు చేసుకోగా 1,189 పరిశ్రమలు రూ. 44 వేల 795 కోట్ల పెట్టుబడితో 4 లక్షల మందికి ఉపాధి కల్పిస్తున్నాం. అమెజాన్ సంస్థకి చెందిన మూడు డేటా సెంటర్స్, మైక్రో సాఫ్ట్ సంస్థకి చెందిన మూడు డేటా సెంటర్స్ జిల్లాలో ఏర్పాటు చేశాం. రాష్ట్ర ప్రభుత్వం 19 వేల 333 ఎకరాలలో 63 వేల కోట్ల పెట్టుబడితో జిల్లాలో ఏర్పాటు కానున్న ఫార్మా సిటీ ద్వారా లక్ష మందికి పైగా ఉపాధి లభించనుంది.

ఈ సందర్భంగా ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు కలెక్టర్ అమోయ్‌కుమార్ ప్రశంసాపత్రాలు బహూకరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు తిరుపతి రావు, ప్రతీక్ జైన్, అసిస్టెంట్ కలెక్టర్ ఐఎఎస్ కదివరన్ ఫలనీ, జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ, జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.















కాంగ్రెస్ జిల్లా కార్యాలయంలో ఘనంగా గణతంత్ర వేడుకలు

- జాతీయ జెండా అవిష్కరించిన డీసీసీ ప్రెసిడెంట్ చల్ల నర్సింహ్మారెడ్డి



నవతెలంగాణ- రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

గణతంత్ర దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ రంగారెడ్డి జిల్లా కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. కాంగ్రెస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చల్ల నర్సింహ్మారెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి నేటితో 74 ఏండ్లు అవుతున్న సందర్భంగా దేశ ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. రాజ్యాంగం ద్వారా సంపూర్ణ స్వేచ్ఛ, సమానత్వం, లౌకికతత్వం, న్యాయాన్ని పూర్తి స్థాయిలో ఒక హక్కుగా పొందినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కిసాన్ సెల్ జాతీయ ఉపాధ్యక్షులు కోదండరెడ్డి, మాజీ మంత్రి టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ చిన్నారెడ్డి, జనరల్ సెక్రెటరీ మర్రి ఆదిత్యరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పైరవీ, బదిలీలు రద్దు చేయాలి

- తీవ్రంగా ఖండించిన టీఎస్ యూటీఎఫ్ రంగారెడ్డి జిల్లా కమిటీ

నవతెలంగాణ- రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

ఉపాధ్యాయుల బదిలీలలో ప్రజా ప్రతినిధులు జోక్యం చేసుకుని దొడ్డి దారిన చేస్తున్న బదిలీలను రద్దు చేయాలని టీఎస్‌యూటీఎఫ్ రంగారెడ్డి జిల్లా కమిటీ తీవ్రంగా ఖండించింది. గురువారం టీఎస్ యూటీఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గోపాల్ నాయక్, వెంకటప్ప మాట్లాడుతూ పంచాయతీతో ప్రభుత్వానికి చెడ్డపేరు తేవద్దన్న ప్రజా ప్రతినిధులు అధికారులు, ప్రభుత్వమే పారదర్శకతకు పాతరేసి పైరవీ బదిలీలకు తెరతీస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి సందర్భంలో ఉపాధ్యాయ సంఘాలు ఎలా మౌనంగా ఉంటాయని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా రంగారెడ్డి జిల్లాలో ప్రభుత్వ పెద్దల అండదండలతో హెచ్ఆర్ఏ ప్రాంతాల్లోని బడులకు దొడ్డిదారి ఉత్తర్వులు తెచ్చుకొని మారుమూల ప్రాంతాల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల ఆశలపై నీళ్ళ చల్లడం సబబు కాదని పేర్కొన్నారు. పైరవీ బదిలీలు ఆపాలని, లేకపోతే జిల్లా వ్యాప్తంగా అన్యాయానికి గురైన ఉపాధ్యాయులందరినీ సంఘటిత పరిచి ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. వెంటనే ఈ దొడ్డిదారి అక్రమ బదిలీలను రద్దు చేసి, సాధారణ ఉపాధ్యాయులకు న్యాయం చేసి, బదిలీలలో పారదర్శకతను కాపాడాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

శంషాబాద్‌లో ఘనంగా గణతంత్ర వేడుకలు



నవతెలంగాణ- శంషాబాద్

74వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు గురువారం శంషాబాద్ మండలంలో మున్సిపాలిటీ పరిధిలో ఘనంగా జరిగాయి. శంషాబాద్ మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద గణతంత్ర వేడుకల్లో ఎంపీడీవో వసంత లక్ష్మి ఎంపీపీ జేయమ్మ శ్రీనివాస్ తహసీల్దార్ శ్రీనివాసరెడ్డి, జడ్పీటీసీ తన్విరాజు, వైస్ ఎంపీపీ నీలం మోహన్, అధికారులు ఉషా కిరణ్ బి.ప్రతిభ, శ్రీనివాస్‌రెడ్డి, ప్రవీణ, ప్రవీణ్‌కుమార్, యాదగిరి రెడ్డి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. మున్సిపల్ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో కమిషనర్ భోగేశ్వరరావు, మున్సిపల్ చైర్ పర్సన్ కే.సుష్మా మహేందర్‌రెడ్డి, వైస్ చైర్మన్ బండి గోపాల్‌యాదవ్ కౌన్సిలర్లు పాల్గొన్నారు. అనంతరం ఓల్డ్ పీఎస్ వద్ద ఉన్న గాంధీ విగ్రహం వద్ద బీఆర్ఎస్ ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చైర్‌పర్సన్ సుష్మ, వైస్ చైర్మన్, బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ఎయిర్‌పోర్టులో ఆర్జీఐఏ పోలీస్‌స్టేషన్ వద్ద ఘనంగా గణతంత్ర వేడుకలు

ఎయిర్‌పోర్టులో వివిధ సీఆర్పీఎఫ్, బీఎస్ఎఫ్, డాగ్ స్క్వాడ్ విన్యాసాలు నిర్వహించారు. ఆర్జీఐఏ పోలీస్ స్టేషన్ వద్ద జరిగిన గణతంత్ర వేడుకల్లో శంషాబాద్ జోన్ డీసీపీ జగదీశ్వర్‌రెడ్డి ఏసీపీ, భాస్కర్ వేముల, సీఐ శ్రీనివాస్, రూరల్ సీఐ శ్రీధర్‌కుమార్, ఎస్సైలు సుమన్ దేవరాజ్ పాల్గొన్నారు.



పార్కుల అభివృద్ధికి కృషి చేస్తాం

- కౌన్సిలర్ నవీన్‌కుమార్



నవతెలంగాణ-గండిపేట్

ప్రజావసరాల కోసం దశల వారిగా పార్కుల అభివృద్ధికి కృషి చేస్తామని కౌన్సిలర్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. గురువారం మణికొండ మున్సిపాలిటీ 8వ వార్డులోని అల్కాపూర్ టౌన్‌షిప్‌లోని మహాత్మాగాంధీ పార్కులో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రజల కోరిక మేరకు పార్కును అభివృద్ధి చేస్తన్నట్టు తెలిపారు. తమ వార్డును ఆదర్శంగా చేసేందుకు కృషి చేస్తున్నట్టు తెలిపారు. మున్సిపల్ అధికారుల సహకారంతో త్వరలో పార్కును అభివృద్ధి చేసి ప్రజలకు అంకితం చేస్తామన్నారు. పెండింగ్ పనులను రాబోయే రోజుల్లో పూర్తి చేసేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కాలనీవాసులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు





నవతెలంగాణ-రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

ఎస్ఆర్ శంకరన్ ఐఏఎస్ అకాడమీలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ ప్రవేశికను విద్యార్థులు చదివి ప్రమాణం చేశారు. భారత రాజ్యాంగాన్ని పరి రక్షించుకోవాలని వక్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వై సత్య నారాయణ మాజీ ఐటీఎఫ్ఎస్, అడిషనల్ కమిషనర్ కమర్షియల్ టాక్సెస్ (రిటైర్డ్)హాజరై జెండా ఆవిష్కరణ చేశారు. సర్వసత్తాక, ప్రజాస్వామ్య, లౌకిక, సామ్యవాద వ్యవస్థని రూపొందించుకునే దానికోసం యువత నడుం బిగించాలని, ఇలాంటి తరుణంలో మరింత చురుకుగా వ్యవహరించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అకాడమీ ప్రిన్సిపాల్ కే.సురేందర్‌రెడ్డి, కోర్సు కో-ఆర్డినేటర్ జనార్దన్ దండు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కె.సతీష్‌కుమార్, సోషల్ మీడియా బాధ్యులు కోట మురళీకృష్ణ, కార్యాలయ సిబ్బంది టి. రాజా, బండారి రంజిత్‌కుమార్, బి.రాజేందర్, బి.రామచంద్రం, విద్యార్థిని, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-మియాపూర్

గచ్చిబౌలిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సాంభశివరావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

'మహిళలపై బీఆర్ఎస్ నాయకుల వేధింపులకు ఆపాలి'



నవతెలంగాణ-మియాపూర్

మహిళల పట్ల బీఆర్ఎస్ నాయకులు వ్యవహరిస్తున్న తీరు వెంటనే మానుకోవాలని జాతీయ చేనేత మహిళ విభాగం ప్రధాన కార్యదర్శి గూడ లావణ్య అన్నారు. గురువారం ఆమె మాట్లాడుతూ సీఎం కేసీఆర్ వెంటనే స్పందించి జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌ను పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని ఆమె డిమాండ్ చేశారు. గత కొద్దిరోజులుగా ఆయన మహిళ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని అన్నారు. దీనిపై బీఆర్ఎస్ ప్రభుత్వం మౌనంగా ఉండడం మంచి పద్ధతి కాదన్నారు. సదరు ఎమ్మెల్యేపై చర్యలు తీసుకోకపోతే తమ సత్తా ఏందో చూపిస్తామని ఆమె హెచ్చరించారు.

షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ జిల్లా అధికారి ఎన్.మల్లేశంకు ప్రశంస పత్రం



నవతెలంగాణ-వికారాబాద్ కలెక్టరేట్

వికారాబాద్ జిల్లా కేంద్రంలోని జిల్లా సమీకృత కార్యాలయ సముదాయ భవన ఆవరణలో నిర్వహించిన గణతంత్ర వేడుకల సందర్భంగా జిల్లా అధికారులకు ప్రశంస పత్రాలు అందజేశారు. జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి ఎన్.మల్లేశం చేస్తున్న కృషి వసతి గృహాలలో మెరుగుదలకు ఉపయోగపడుతున్నందున జిల్లాలో ఉన్న వసతి గృహ సంక్షేమ అధికారులతో నిరంతరం పర్యవేక్షిస్తూ వసతి గృహాలను పర్యవేక్షిస్తూ కరోనా సమయంలో విద్యార్థులకు సరైన జాగ్రత్తలు పాటిస్తూ విద్యార్థి విద్యార్థులను నిరంతరం పర్యవేక్షిస్తున్నందున వారికి కలెక్టర్ ప్రశంసా పత్రం అందజేశారు.

ఎంతో గర్వంగా ఉంది : ఎన్. మల్లేశం, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి

గణతంత్ర వేడుకల సందర్భంగా ప్రశంస పత్రం ఇవ్వడం ఎంతో గర్వంగా ఉంది. ఇక ముందు వసతి గృహాల నిర్వహణ ఎంతో బాధ్యతగా నిర్వహిస్తా. సరైన నిబంధనలు పాటిస్తూ ప్రభుత్వం అందజేస్తున్న ఫలాలను విద్యార్థులకు సంపూర్ణంగా అందిస్తాం. జిల్లాలో పరిగి హెచ్‌డబ్ల్యూఓ ప్రవీణ్‌రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ హేమలత, నవాబ్‌పేట్ వసతి గృహ వాచ్‌మెన్ సాదిక్ ముగ్గురికి మా శాఖలో ప్రశంసాపత్రం రావడం గర్వించదగ్గ విషయం. ప్రతి ఒక్కరూ ఇదే స్ఫూర్తితో కృషి చేయాలని ఆకాక్షిస్తున్నాం.

కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలి

- సీఐటీయూ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి చంద్రమోహన్



నవతెలంగాణ-రాజేంద్రనగర్

కాటేదాన్ పారిశ్రామిక ప్రాంతంలో పనిచేస్తున్న కార్మికులందరికీ కనీస వేతనాలు ఇవ్వాలని సీఐటీయూ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఎం.చంద్రమోహన్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. గురువారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా కాటేదాన్, శ్రీరామ్ కాలనీ క్లస్టర్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో చంద్రమోహన్ ముఖ్యఅతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికుల కష్టాలు మొదలయ్యాయని ఆయన అన్నారు. ఎంతో పోరాడి తెచ్చుకున్న కార్మిక చట్టాలను పూర్తిగా కాలరాసిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజ్యాంగం ప్రకారం కార్మికులకు ఉండాల్సిన హక్కులను కూడా హరించిందని ఆయన అన్నారు. పారిశ్రామిక ప్రాంతంలో కార్మికులకు ఈఎస్ఐ, పీఎఫ్ వంటి కనీస సౌకర్యాలు కల్పించాలని ఆయన అన్నారు. రాబోయే రోజులలో కార్మికుల సమస్యల మీద రాజీలేని పోరాటం చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ కన్వీనర్ రుద్రకుమార్, భాస్కర్, సీఐటీయూ రాజేంద్రనగర్ కన్వీనర్ గట్టయ్య, సీఐటీయూ జిల్లా నాయకులు కురుమయ్య, షకీల్, ప్రవీణ్, శ్రీనివాస్, మల్లేష్, వెంకటేష్, సచిన్, తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా బాలాజీ కేజీ ఉన్నత పాఠశాలలో గణతంత్ర వేడుకలు

నవతెలంగాణ-కొడంగల్

కొడంగల్ పట్టణంలో బాలాజీ కేజీ ఉన్నత పాఠశాలలో ఘనంగా గణతంత్ర వేడుకలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మాజీ ఎమ్మెల్యే గుర్నాథ్ రెడ్డి హాజరై మాట్లాడుతూ ఎందరో త్యాగమూర్తుల ఫలితంగా బ్రిటీష్ వారి పాలన నుంచి దేశానికి విముక్తి లభించిందన్నారు. కార్యక్రమంలో డీడీఎస్ జిల్లా అధ్యక్షులు లోకుర్తి జయతీర్థ చారి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



క్రీడాకారులకు బీఎంఆర్ ఫౌండేషన్ చేయూత

నవతెలంగాణ-దోమ

మండల పరిధిలోని కిష్టాపూర్ గ్రామంలో యువతకు బీఎంఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వాలీబాల్, వాలీబాల్ నెట్, ఏకరూప టీషర్టులను ఉమ్మడి రంగారెడ్డి డీసీసీబీ చైర్మన్ బుయ్యని మనోహర్ రెడ్డి తన అనుచరులతో అందించారు. కార్యక్రమంలో శివకుమార్ గౌడ్, వార్డు సభ్యులు యాదగిరి, వెంకటమ్మ, రమేష్, రాములు, నర్సింలు, యాదయ్య, సూర్యకుమార్, మల్లేష్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు.

జిల్లా ఉత్తమ ఎంపీడీవోగా బషీరాబాద్ ఎంపీడీవో రమేష్



నవతెలంగాణ-బషీరాబాద్

మండలానికి చెందిన ఎంపీడీవో రమేష్‌కు అరుదైన గౌరవం దక్కింది. గురువారం 74వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని వికారాబాద్ జిల్లాలో ఉత్తమ ఎంపీడీఓ అవార్డు వికారాబాద్ జిల్లా కలెక్టర్ నిఖిల చేతుల మీదగా అందుకున్నారు.

పాఠశాలకు మైక్ సౌండ్‌ను అందజేత



నవతెలంగాణ-పెద్దేముల్

74వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని పాఠశాలకు మైక్ సౌండ్ అందజేశారు. గురువారం పెద్దేముల్ మండల పరిధిలోని గాజీపూర్ ఎంపీయూపీఎస్ పాఠశాలకు పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న, ఉపాధ్యాయురాలు వత్సల భర్త నాగులపల్లి మాజీ ఉపసర్పంచ్ పురుషోత్తం, సర్పంచ్ వీరన్న పాఠశాల ప్రధానోపాధ్యాయులు జయశ్రీకి మైక్ సౌండ్ అందజేశారు. పాఠశాలల ఉపాధ్యాయులు, పాఠశాల చైర్మన్ అంజయ్య పాఠశాలకు మైక్ సౌండ్ అందజేసిన ఇద్దరి దంపతులను శాలువతో సత్కరించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి



- జడ్పీటీసీ మధుకర్

నవతెలంగాణ-మర్పల్లి

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి అని జడ్పీటీసీ మధుకర్ అన్నారు. మండల కేంద్రంలోని జడ్పీహెచ్ ఎస్ ఉన్నత పాఠశాలలో 74వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మోహన్ రెడ్డి, మాజీ సర్పంచ్ మనోహర్, మైనార్టీ సెల్ జిల్లా మాజీ అధ్యక్షుడు ఖలిమొద్దీన్, అడ్వకేట్ మోహన్‌రెడ్డి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు గఫార్, ఖాజ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గణతంత్ర వేడుకల్లో డీసీసీ అధ్యక్షుడు



నవతెలంగాణ-పరిగి

పరిగి పట్టణ కేంద్రంలో గురువారం నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షుడు రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నెంబర్1లో విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం తన నివాసంలో జెండాను ఎగరవేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ఉత్తమ తహసీల్దార్‌గా బషీరాబాద్ తహసీల్దార్ వెంకటస్వామి



నవతెలంగాణ-బషీరాబాద్

మండలానికి చెందిన తహసీల్దార్ వెంకటస్వామికి అరుదైన గౌరవం దక్కింది. గురువారం 74వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని వికారాబాద్ జిల్లాలో ఉత్తమ తహసీల్దార్‌గా అవార్డు వికారాబాద్ జిల్లా కలెక్టర్ నిఖిల చేతుల మీదగా అందుకున్నారు.

ఏపీవో రాములుకు జిల్లా ఉత్తమ ఉద్యోగి అవార్డు

నవతెలంగాణ-కొడంగల్

జిల్లా ఉత్తమ ఉద్యోగిగా ఎన్నికైన ఏపీవో రాములు గురువారం వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఉద్యోగులుగా ఎన్నికైన కొడంగల్ ఏపీవో రాములు, జిల్లా కలెక్టర్ నిఖిల, అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ, డీఆర్డిఓ కృష్ణన్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని, అవార్డును అందుకున్నారు. జిల్లా ఉత్తమ ఉద్యోగి గా ఎన్నికైన ఏపీవో రాములు మాట్లాడుతూ ఉత్తమ ఉద్యోగి అవా ర్డుకు ఎంపిక కావడానికి సహకరించిన ప్రతి ఒకరికీ కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు ఉత్తమ సేవలు అందించినందుకు తనకు జిల్లా ఉత్తమ ఉద్యోగిగా ప్రశంసా పత్రం, అవార్డు అందించారన్నారు. జిల్లా ఉత్తమ ఉద్యోగిగా ఎన్నిక కావడంతో, బంధువులు,మిత్రులు, తోటి ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.



ప్రతి ఒక్కరికీ సేవా గుణం ఉండాలి





- మైనార్టీ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎండీ అయూబ్

నవతెలంగాణ-పరిగి

ప్రతి ఒక్కరూ సేవా గుణం అలవర్చుకోవాలని పరిగి మండల మైనార్టీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండీ అయూబ్ అన్నారు. గురువారం పరిగి మండల పరిధిలోని ఖుదావంధపూర్ ప్రాథమికోన్నత పాఠశాలకు దాత ఆయుబ్ సుమారు రూ.8 వేలు విలువ చేసి బ్లూటూత్ మైక్‌ను గణతంత్ర దినోత్సవం సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె.జమునకు అందజేశారు. గతంలో కూడా ఆయుబ్ పాఠశాలకు ప్రొజెక్టర్, రెండుసార్లు నోటు పుస్తకాలు, ఇప్పుడు బ్లూటూత్ మైక్ ఇచ్చి తనకు పాఠశాలపై ఉన్న అభిమానాన్ని చాటుకున్నాడు. ఈ సందర్భంగా ఆట పోటీల్లో గెలిచిన విద్యార్థులకు సర్పంచ్ గోపాల్, ఎంపీటీసీ ఉమారాణి, డీలర్ రాజు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయూబ్ మాట్లాడుతూ ఇంకొందరు దాతలు ముందుకు వచ్చి పాఠశాల అభివృద్ధిలో పాలుపంచుకోవాలని కోరారు. 'మన ఊరి పాఠశాలను అభివృద్ధి పరచుకోవాల్సిన బాధ్యత మనపైనే ఉందని' ఉందన్నారు. ప్రధానోపాధ్యాయురాలు కె.జమున మాట్లాడుతూ పాఠశాలలో సదుపాయాల కొరత ఉందని, అందుకు మరికొందరు దాతలు ముందుకు వచ్చి పాఠశాల అభివృద్ధిలో పాలు పంచుకోవాలని కోరారు. ఈ సందర్భంగా దాత ఆయుబ్‌కు, పాఠశాలలో జరిగిన ఆటల పోటీలకు బహుమతులను ప్రదానం చేసిన నవాజ్‌రెడ్డికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఆదర్శ రైతు సుభాన్‌రెడ్డి, వార్డు మెంబర్లు, యువకులు గ్రామస్తులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అధికార బీఆర్ఎస్ నేతల్లో వర్గపోరు



- ఎంపీపీ తనయుడిదే మండల పరిషత్ పెత్తనం
- తుతు మంత్రాంగ మండల పరిషత్ అధికారులు

నవతెలంగాణ-దోమ

అధికార బీఆర్ఎస్ నేతల్లో వర్గపోరు మొదలైంది. పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేశ్ రెడ్డి, ఉమ్మడి రంగారెడ్డి డీసీసీబీ చైర్మన్ మనోహర్ రెడ్డి నేతల మధ్య రాజకీయం రచ్చకెక్కింది. గురువారం జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో భాగంగా మండల పరిషత్ కార్యాలయం ఎదుట ఇరువురు నేతల అనుచరులు తిట్టుకున్న తిట్ల పురాణాలు మండలంలో చర్చనీయాంశంగా మారాయి. గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ జయరామ్ జాతీయ జెండాను ఆవిష్కరించేందుకు అన్ని ఏర్పాట్లను సిద్ధం చేశారు. కార్యక్రమానికి ఎంపీపీ అనసూయ, వైస్ ఎంపీపీ మల్లేశం, ఆయా పార్టీల నేతలు, అధికారులు హజరయ్యారు. ఈ క్రమంలో ఎంపీపీ అనసూయ జాతీయ జెండాను ఆవిష్కరించేందుకు రాగ, వైస్ ఎంపీపీ మల్లేశం ఆమెను అడ్డుకున్నారు. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జాతీయ జెండాను అధికారికంగా అధికారులు ఎగురవేయాల్సి ఉంటుందని (ఎమ్మెల్యే అనుచరుడు) వైస్ ఎంపీపీ మల్లేశం (డీసీసీబీ చైర్మన్ అనుచరురాలు) ఎంపీపీ అనసూయను నిలదీశారు. జోక్యం చేసుకున్న ఎంపీపీ తనయుడు రాఘవేందర్‌రెడ్డి జాతీయ జెండాను ఎంపీపీ అనసూయనే ఎగురవేస్తుందని వైస్ ఎంపీపీ మల్లేశంపై వాగ్వాదానికి దిగాడు. ఎంపీపీ 'మీ అమ్మ అయితే నీవేందుకు వాదిస్తున్నావని' రాఘవేందర్ రెడ్డిపై వైస్ ఎంపీపీ మల్లేశం ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో ఇరువురు నేతల మధ్య పరస్పర జాతీయ జెండాను ఎగురవేశారు. అధికార పార్టీ నేతలు దూషణలు, తిట్ల పురాణాలు దూషించుకోవడంతో వివాదం తారస్థాయికి చేరుకుంది. అక్కడే ఉన్న అధికారులు, మిగత నేతలు ఇద్దరిని సముదాయించేందుకు ప్రయాత్నాలు జరిపారు. అయినప్పటికీ వినకుండా ఇరువురు నేతలు తిట్టుకుంటునే ఎంపీపీ అనసూయ. ఎంపీడీఓ జయరాంతో తింటుకుంటూ జాతీయ జెండా ఆవిష్కరించడంతో జెండాకు తీవ్ర అవమానం జరిగిందని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు.

నిరుపేద విద్యార్థుల కోసం దాతలు ముందుకు రావాలి

- మాజీ సర్పంచ్ నర్సింలు మైక్ సౌండ్, నోట్ బుక్స్ అందజేత
- ఉపాధ్యాయుడు ప్రభాకర్ రెడ్డి రూ.10వేలు బహుమతులు ప్రదానం



నవతెలంగాణ-పెద్దేముల్

ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న బడుగు, బలహీన వర్గాల విద్యార్థుల కోసం దాతలు ముందుకురావాలని హన్మపూర్ మాజీ సర్పంచ్ లోంక నర్సింలు పిలుపునిచ్చారు. పెద్దేముల్ మండల పరిధిలోని ఇందూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో 74వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా హన్మపూర్ ఎంపీటీసీ లోంక నీలు భర్త మాజీ సర్పంచ్ నర్సింలు మైక్ సౌండ్, 300 నోటు పుస్తకాలు, అదేపాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుడు ప్రభాకర్ రెడ్డి ఆటల పోటీలో గెలుపొందిన విద్యార్థులకు రూ10 వేలతో బహుమతులు అందజేశారు. వారు మాట్లాడుతూ.... గ్రామీణ ప్రాంతంలోని ప్రభుత్వ పాఠశాలలను దత్తత తీసుకుని అభివృద్ధికి కృషి చేయాలన్నారు. మాజీ సర్పంచ్ నర్సింలు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్ రెడ్డిని పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అక్కమహాదేవి. ఉపాధ్యాయులు అంజయ్య, ఆనంద్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-కుల్కచర్ల

కుల్కచర్ల మండల వ్యాప్తంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంపై ఎంపీపీ సత్యమ్మహరిశ్చందర్, పప్రభుత్వ ప్రయివేట్ కార్యాలయంపై సంబంధిత అధికారులు, గ్రామపంచాయతీ కార్యాలయాలపై సర్పంచులు, ప్రభుత్వ ప్రయివేటు పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండాను ఎగరవేశారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ఆటల పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. రాజకీయ పార్టీల నాయకులు ప్రజాప్రతినిధులు యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.







నేడు సిరిపురానికి ఎమ్మెల్యే

- బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి



నవతెలంగాణ-మర్పల్లి

మండలంలోని సిరిపురంలో శుక్రవారం జరిగే 'మీతో నేను' కార్యక్రమానికి వికారాబాద్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ హాజరు కానున్నారని అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. ఉదయం 6:30 గంటలకు జరిగే 'మీతో నేను' కార్యక్రమానికి మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులు హాజరుకావాలని ఆయన కోరారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో ప్రజలకు రక్షణ లేదు

- టీపీసీసీఅధ్యక్షులు రేవంత్ రెడ్డి
- 'హత్‌సే హాత్ జోడో' యాత్ర ప్రారంభించిన రేవంత్ రెడ్డి



నవతెలంగాణ- కొడంగల్

కొడంగల్ నియోజకవర్గంలో 'హత్ సే హాత్ జోడో' యాత్ర టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి బోంరాస్‌పేట్ మండలంలో మదన్‌పల్లి ఆంజనేయ స్వామి దేవస్థానంలో పూజలు చేసి అక్కడినుండి యాత్ర ప్రారంభించారు, అనంతరం దుద్యాల్ మండల కేంద్రం చేరుకున్న యాత్ర, సాయంత్రం కొడంగల్ వెంకటేశ్వర స్వామి ఆలయంలో పూజలు చేసి అక్కడి నుండి తన నివాసానికి పెద్దఎత్తున నాయకులు, కార్యకర్తలు, అభిమానుల మధ్య ర్యాలీగా బయలు దేరారు, కోడంగల్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహనికి పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ కొడంగల్ నియోజకవర్గ కాంగ్రెస్‌కి కంచుకోట అన్నారు. దేశం అనేక సమస్యలు ఎదుర్కొంటుందన్నారు. మతాల మధ్య, కులాల మధ్య చిచ్చులు పెడుతూ అధికారాన్ని పదిలం చేసుకొనేందుకు కుట్రలు కుతంత్రాలు చేస్తూ ప్రజలను విభజించు పాలిస్తున్న సందర్భంలో గాంధీ కుటుంబం నుండి రాహుల్ గాంధీ కన్యా కుమారి నుండి కాశ్మీర్ వరకు ప్రజలకు రక్షణ కల్పించేందుకు పాదయాత్ర చేపట్టారన్నారు, రాహుల్ గాంధీ స్ఫూర్తితో భారత్ జూడో యాత్ర స్ఫూర్తిని తీసుకొని రాష్ట్రంలో 'హత్ సే హత్ జోడో' కార్యక్రమం చేపట్టామన్నారు, ప్రతి కార్యకర్త నాయకుడి దగ్గరికి చేరుకునేందుకే 'హత్ సే హత్ జోడో' కార్యక్రమం మల్లికార్జున ఖార్గే పిలుపునిచ్చారన్నారు. 26 జనవరి రోజు రాహుల్ గాంధీ పాదయాత్ర ముగింపు రోజే జూడో యాత్ర ప్రారంభించాలని కాంగ్రెస్ నిర్ణయించిందన్నారు. నాలుగు రోజుల తర్వాత జాతీయ జెండాను రాహుల్ గాంధీ ఎగరవేస్తారన్నారు. 'హత్ సే హత్ జోడో' యాత్ర కోడంగల్ నుండి ప్రారంభించామన్నారు. హిందూ, ముస్లిం, సిక్కు ఎవరికైనా సమస్య వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి రక్షణ కల్పించేదన్నారు, నరేంద్ర మోడీ, కేసీఆర్ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించా యన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు నందరం ప్రశాంత్, టీపీసీసీ ప్రతినిధి యూసుఫ్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కృష్ణంరాజు, పట్టణ అధ్యక్షులు నయుం, వర్కింగ్ ప్రెసిడెంట్ దాము, కోడంగల్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఆనంద్ రెడ్డి, సంజీవరెడ్డి, బాల్‌రాజ్, కౌన్సిలర్ శంకర్ నాయక్, సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అన్వర్ సెట్ జన్మదిన వేడుకలు





నవతెలంగాణ-పరిగి

పరిగి పట్టణ కేంద్రంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు అన్వర్‌సెట్ జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొప్పుల మహేష్‌రెడ్డి అన్వర్‌సెట్‌ను ఘనంగా సన్మానించారు. అనంతరం కేక్‌కట్ చేయించారు. పరిగి మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్, జడ్పీటీసీ హరిప్రియ ప్రవీణ్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అన్వర్‌సెట్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, మిత్రులు, బంధువులు తదితరులు పాల్గొన్నారు.



కొడంగల్‌లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు





నవతెలంగాణ-కొడంగల్

74వ గణతంత్ర దినోత్సవ వేడుకలను కొడంగల్ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేపట్నం నరేందర్‌రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. వ్యవసాయ మార్కెట్ యార్డులో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బీములు, మండల ప్రజా పరిషత్ కారాల్యలయంలో ఎంపీపీ ముద్దప్ప దేశ్ముఖ్, మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ ప్రవీణ్ కుమార్, అటవీశాఖ కార్యాలయంలో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ సవిత, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై రవిగౌడ్, ఎక్సైజ్‌శాఖ కార్యాలయంలో ఎక్సైజ్ సీఐ సైదులు, అగ్రికల్చర్ కార్యాలయంలో శంకర్‌రాథోడ్, మండల విద్యాధికారి కార్యాలయంలో మండల విద్యాధికారి రాంరెడ్డి, జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఎంపీపీ ముద్దప్ప దేశ్ముఖ్‌తో ప్రజా ప్రతినిధులతో, నాయకులతో కలిసి ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం వ్యవసాయ మార్కెట్ యార్డులో, మున్సిపల్, మండల ప్రజాపరిషత్ కార్యాలయం, వ్యవసాయశాఖ, మండల తహసీల్దార్ కార్యాలయాల్లో జాతీయ జెండావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జగదీశ్వర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బీములు, కౌన్సిలర్ మధుసూదన్ యాదవ్, పీఏసీఎస్ చైర్మన్ కటకం శివ కుమార్, మాజీ జడ్పీటీసీ ఏనుగుల భాస్కర్, మాజీ సర్పంచ్ రమేష్‌బాబు, బీఆర్ఎస్ నియోజకవర్గ అధికార ప్రతినిధిరెడ్డి శ్రీనివాస్, బాల్‌రాజ్, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు మునీర్, బీఆర్ఎస్ యువజన మండల ఉపాధ్యక్షులు జగన్‌మోహన్, నవాజ్, ఏడీఏ శంకర్‌రాథోడ్, ఏవో బాలాజీ, మండల తహసీల్దార్ బుచ్చయ్య, డిప్యూటీ తహసీల్దార్ సురేష్, ఎస్సై రవిగౌడ్, ఎంపీడీవో పాండు, ఎంపీ ఓ శ్రీనివాస్ పాల్గొన్నారు.





బంజారా క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

- బంజారా యువకులు సద్వినియోగం చేసుకోవాలి
- క్రికెట్ టోర్నమెంట్ సలహాదారుడు జాదవ్ రాము విజ్ఞప్తి

నవతెలంగాణ- పెద్దేముల్

పెద్దేముల్ తండాలో నెల1 తేదీ తాండూర్‌నియోజకవర్గ బంజారా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పెద్దేముల్ జడ్పీటీసీ దారాసింగ్, తనయుడు జాదవ్ సునీల్ ప్రోత్సాహంతో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. శ్రీ సంత్ సేవలాల్ మహారాజ్ జయంతి పురస్కరించుకొని బంజారా యువకులకు క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. టోర్నమెంట్‌కు ఎటువంటి రుసుము చెల్లించరాదని విజ్ఞప్తి చేశారు. ఈ టోర్నమెంట్ లో ప్రథమ బహుమతిగా నగదు 40వేలతో పాటు షీల్డ్ కప్పు, ద్వితీయ బహుమతి నగదు 20 వేలుతో పాటు షీల్డ్ కప్పు అందజేసినట్లు తెలిపారు. క్రికెట్ క్రీడాకారులు ఈనెల 31 సాయంత్రం వరకు క్రికెట్ జట్ల పేర్లు నమోదు చేసుకో వాలని పేర్కొన్నారు. టోర్నమెంట్ సలహాదారులు జాదవ్ సునీల్, రాథోడ్ గోపాల్, రాథోడ్ శ్రీకాంత్, టోర్నమెంట్ ఆర్గనైజర్స్ చవాన్ సురేష్,రాథోడ్ సంతోష్, చవాన్ ధన్ రాజ్, రాహుల్ నాయక్, గణేష్, టోర్నమెంట్కు ఆర్గనైజర్‌గా కొనసాగుతారని తెలిపారు. ఆర్గనైజర్స్ ఫోన్ నెంబర్స్ 8688283421, 9346656911, 8074854181, 9014911314, 93988646141,గల ఫోన్ నెంబర్స్ కు ఫోన్ చేసి క్రికెట్ జట్టు పేరు నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. బంజారా క్రికెట్ టోర్నమెంట్‌ను బంజారా యువకులు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ఉత్తమ తహసీల్దార్‌గా రమేష్ కుమార్



నవతెలంగాణ - కుల్కచర్ల

జిల్లా ఉత్తమ తహసీల్దార్‌గా కుల్కచర్ల మండల తహసీల్దార్ రమేష్ కుమార్ ఎంపికయ్యారు. గురువారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా జిల్లా కలెక్టర్ నిఖిల చేతుల మీదుగా ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. అయన మాట్లాడుతూ.. ఉత్తమ తహసీల్దార్ ప్రశంసాపత్రం అందుకోవడం సంతోషకరమని, మరింత బాధ్యతతో పనిచేసి పేద ప్రజలకు సులభతరంగా రెవెన్యూ సేవలు అందిస్తామన్నారు.



షాద్‌నగర్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 74 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి వీర్లపల్లి శంకర్ జెండా ఎగురవేసి, పార్టీ శ్రేణులకు శుభాకాంక్షలు తెలిపారు.

నవతెలంగాణ 3
రంగారెడ్డి - వికారాబాద్
శుక్రవారం 27 జనవరి 2023



శంకర్‌పల్లి: మార్కెట్ కమిటీ కార్యాలయం ఎదుట చైర్మెన్ మారేపల్లి పాపారావు, చైర్మెన్ కురుమ వెంకటేష్, డైరెక్టర్లు, మార్కెట్ కమిటీ కార్యదర్శి, సిబ్బంది కలిసి జాతీయ జెండావిష్కరించారు.



మహానుభావుల అడుగు జాడల్లో నడవాలి

- టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, జాతీయ ప్రధాన కార్యదర్శి బక్కని నర్సింలు

నవతెలంగాణ-షాద్‌నగర్

మహానుభావుల అడుగుజాడల్లో నడవాలని, వారి ఆశయ సాధనకు కృషి చేయాలని టీడీపీ పోలీట్ బ్యూరో సభ్యులు, జాతీయ ప్రధాన కార్యదర్శి బక్కని నర్సింలు అన్నారు. గురువారం 74వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా పట్టణాధ్యక్షులు గంధం ఆనంద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చల్లా వెంకటేశ్వర్ రెడ్డి, విఠ్యాల అంజయ్య, రమేష్, నర్సింలు, హన్మంత్ యాదవ్, కందూరి అంజయ్యగౌడ్, మేడిగ శ్రీను, ప్రభాకర్, శ్రీను, బక్కని క్రిష్ణయ్య రాజు, సి చెన్నయ్య, దాసరి అనంతయ్య, వేముల అంజనేయులు, విఠ్యాల నర్సింలు, చంద్రశేఖర్‌గౌడ్, చెట్ల శ్రీను, శ్రీరామ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ మంచాల గ్రామ శాఖ అధ్యక్షులుగా రావుల శ్రీనివాస్



నవతెలంగాణ-మంచాల

కాంగ్రెస్ మంచాల గ్రామ శాఖ నూతన అధ్యక్షులుగా రావుల శ్రీనివాస్, గ్రామ యూత్ అధ్యక్షులుగా గడ్డం శివలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు ఎడమ నరేందర్‌రెడ్డి తెలిపారు. గురువారం మంచాల గ్రామంలో నూతన బూత్ కమిటీలు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ టీపీసీసీ ఉపాధ్యక్షులు శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి సూచన మేరకు ఈ కమిటీలు వేయడం జరిగిందన్నారు.నూతన గ్రామ శాఖ అధ్యక్షులుగా రావుల శ్రీనివాస్, నూతన యూత్ కమిటీ అధ్యక్షులుగా గడ్డం శివలను ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు వింజమూరి ప్రేమాకర్‌రెడ్డి, కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మునికుంట్ల సంతోష్ కుమార్ గౌడ్, నాయకులు చీమల జంగయ్య యాదవ్, మండల యూత్ అధ్యక్షులు ఏర్పుల సురేష్, పొను గంటి సంపత్ రెడ్డి, రావుల మల్లేష్, పందుగుల లింగంగౌడ్, మాజీ సర్పంచ్‌లు, వెంకట రాజీరెడ్డి, గడ్డం పాపయ్య, బద్రారెడ్డి, లాలు నాయక్, వంగాల బుగ్గ రాములు, పగడాల శ్రీశైలం, పకీరా నాయక్, కే. మల్లేష్,ఇ.శ్రీకాంత్,తదితరులున్నారు.

సరస్వతి శిశుమందిర్ పాఠశాలలో ఘనంగా సామూహిక అక్షరాభ్యాసం



నవతెలంగాణ-షాబాద్

శ్రీ సరస్వతీ శిశుమందిర్ పాఠశాలలో గురువారం సరస్వతి మాత జన్మదినం మాఘ శుద్ధ పంచమిని పురస్కరించుకొని చిన్నపిల్లలకు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని షాబాద్‌లోని శ్రీ సరస్వతీ శిశుమందిర్ పాఠశాలలో జాతీయ జెండావిష్కరించారు. పాఠశాల ఆవరణలో వేద పండితులతో పూజా కార్యక్రమాలు చేశారు. సామూహిక అక్షరాభ్యాసానికి విశేష స్పందన లభించింది. సందర్భంగా పలువురు ప్రముఖులు మాట్లాడుతూ పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తోడ్పడాలని సూచించారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు చూపురులను ఆకట్టుకున్నాయి. ఈ కార్య క్రమంలో శ్రీ సరస్వతి శిశుమందిర్ రంగా రెడ్డి జిల్లా కార్యదర్శి శ్రీ గున్నాల దశరథ రెడ్డి, భాగ్యనగర్ విభాగ్ శైక్షణిక్ ప్రముఖ్ శ్రీ కాసోజు భూషణ్ , పాఠశాల కార్యదర్శి శ్రీఈరంగారి రమేష్, పాఠశాల ప్రధానాచార్యులు రమేష్, భారతీయ కిసాన్ సంఘం అధ్యక్షులు గజేందర్‌గౌడ్, షాబాద్ మండల భారతీయ కిసాన్ సంఘం అధ్యక్షుడు యాదవరెడ్డి, నాయకులు గోపాల్‌రెడ్డి, నారాయణ, తదితరులున్నారు.

ప్రభుత్వాలు రైతుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

ఉప సర్పంచ్ కావలి జగన్



నవతెలంగాణ-యాచారం

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఉపసర్పంచ్ కావలి జగన్ డిమాండ్ చేశారు. గురువారం యాచారం మండల పరిధిలోని కొత్తపల్లిలో వ్యవసాయ కార్మిక సంఘం గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. వ్యవసాయ కార్మిక సంఘం గ్రామ అధ్యక్షునిగా కంబాలపల్లి శేఖర్, కార్యదర్శిగా గుడ్ల జంగయ్య, ఉపాధ్యక్షునిగా కాస కృష్ణయ్య, సహాయ కార్యదర్శిగా కంబాలపల్లి యాదగిరి, కమిటీ సభ్యులుగా చంద్రయ్య, బుచ్చయ్య, ఐలయ్య, చిన్న రమేష్, మహేష్, రమేష్ తదితరులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధరణిలో రైతుల సమస్యలు పరిష్కారం గాక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గుర్తు చేశారు. తక్షణమే ప్రభుత్వం రైతుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.



యాచారం : మండల కేంద్రంలోని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వీరబొమ్మల శ్రీనివాస్ గుప్త ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ జెండావిష్కరించారు.

ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-తలకొండపల్లి

తలకొండపల్లి మండల కేంద్రంలోన్ని అన్ని గ్రామాలలో గురువారం గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కృష్ణ, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శ్రీకాంత్, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ఐ వెంకటేష్, సింగిల్ విండో కార్యాలయం వద్ద సీఈఓ ప్రతాప్‌రెడ్డి, వ్యవసాయ కార్యాలయంలో ఏవో రాజు, ఎంఆర్సీ కార్యాలయంలో ఏమ్ఈఓ సర్దార్ నాయక్, పశు వైద్య కార్యాలయం వద్ద డాక్టర్ శంకరయ్య, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ కల్పన, మహిళా సమాఖ్య వద్ద ఏపీఎం శ్రీదేవి, కస్తూర్బాగాంధీ పాఠశాలలో నిర్వాహకురాలు రేణుక, తలకొండపల్లి గ్రామపంచాయతీ దగ్గర సర్పంచ్ లలిత జ్యోతియ్య, చౌదర్‌పల్లి గ్రామంలో సర్పంచ్ చంద్రయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజశ్రీ, వెల్జాల గ్రామపంచాయతీలో సర్పంచ్ సంగీత శ్రీనివాస్ యాదవ్, స్థానిక బస్టాండ్ వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మహేష్‌లు పాల్గొని జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో జడ్పీటీసీ ఉప్పల వెంకటేష్, ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్, జడ్పీ కో-ఆప్షన్ ముజిబుర్ రెహ్మాన్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ సీఎల్ శ్రీనివాస్ యాదవ్, వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, తలకొండపల్లి సర్పంచుల సంఘం అధ్యక్షులు గోపాల్ నాయక్, తలకొండపల్లి వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డితో పాటు వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు



ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మండల పరిధిలోని వెల్జాల్ గ్రామంలో వాసవి క్లబ్ ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరై స్థానిక నాయకులతో కలిసి మహాత్మా గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గాంధీ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జడ్పీ కో-ఆప్షన్ మూజీ రహీమాన్, ఎంపీపీ నిర్మల శ్రీశైలంగౌడ్, సింగల్ విండో వైస్ చైర్మెన్ రవి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ సీఎస్ శ్రీనివాస్ యాదవ్, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ రమేష్ బాబు, గవర్నర్ రామకృష్ణ, వాసవి సంఘం అధ్యక్షులు శ్రీను, ఉప్ప సర్పంచ్ అజీజ్, ఎంపీటీసీ అంబాజీ, ఆర్యవైశ్య సంఘం సభ్యులు గోపాల కృష్ణగుప్తా, శేఖర్ గుప్తా, విజయ్ కుమార్ గుప్తా, అశోక్ గుప్తా, సంతోష్ గుప్తా, రాజు గుప్తా, కృష్ణయ్య గుప్తా, శ్రీనివాస్ గుప్తా, మనోహర్ గుప్తా వివిధ గ్రామాల సర్పంచ్‌లు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.





రాజ్యాంగంపై ప్రభుత్వమే ప్రజలకు అవగాహన కల్పించాలి

- డీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి తులసిగారి రవీందర్ మహరాజ్

నవతెలంగాణ-మంచాల

భారత రాజ్యాంగంపై ప్రజలకు ప్రభుత్వమే అవగాహన కల్పించాలని దళిత శక్తి ప్రోగ్రాం రాష్ట్ర కార్యదర్శి తులసి గారి రవీందర్ మహరాజ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల పరిధిలోని పలు గ్రామాల్లో డీఎస్పీ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ రథ యాత్రలో భాగంగా బైక్ ర్యాలీ చేపట్టారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా దేశంలో భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 74 ఏండ్లు గడిచినా సమానత్వం, స్వేచ్ఛా, న్యాయం పౌరులకు అందటం లేదన్నారు.



ప్రభుత్వమే ప్రజలకు భారత రాజ్యాంగంపై గ్రామగ్రామాన ప్రచారం చేస్తూ, ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. కార్యక్రమంలో మంచాల మండల కన్వీనర్, ఇబ్రహీంపట్నం నాయకులు ఆనంద్ మహరాజ్, మదు మహరాజ్, శ్రావన్ మహరాజ్, భాస్కర్, రాజు, బాబు రావు, సురేందర్, రంజిత్, వంశీ, వినోద్, రాము, రఘుపతి, నాగర్జున్, ప్రదీప్ తదితరులున్నారు.

గెలుపోటములను సమానంగా స్వీకరించాలి



- టీపీసీసీ కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్ గౌడ్
- ముగిసిన మైసిగండి ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్

నవతెలంగాణ-ఆమనగల్

గెలుపు ఓటములను సమానంగా స్వీకరించిన వారే అసలైన క్రీడాకారులని టీపీసీసీ కార్యవర్గ సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్ అన్నారు. కడ్తాల్ మండలంలోని మైసిగండి గ్రామంలో ఈనెల 18న ప్రారంభమైన మైసిగండి ప్రీమియర్ లీగ్ 2 క్రికెట్ టోర్నమెంట్ గురువారం ముగిసింది. ఈసందర్భంగా నిర్వహించిన బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్ హాజరై, మాట్లాడుతూ ఓటమిని గెలుపునకు నాందిగా భావించి తదుపరి పోటీల్లో గెలుపొందడానికి ప్రయత్నించిన వారే క్రీడల్లో రాణిస్తారని పేర్కొన్నారు. 9 రోజుల పాటు 5 జట్ల మధ్య హెూరాహెూరీగా సాగిన ఈ టోర్నమెంట్లో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కేతావత్ హీరాసింగ్ స్పాన్సర్ చేసిన జోష్ డ్రాగన్స్ టీం విన్నర్‌గా నిలిచి ప్రీమియర్ లీగ్ 2 ట్రోఫీని కైవసం చేసుకుంది. అదేవిధంగా రన్నరప్ గా సర్దార్ స్ట్రైకర్ జట్టు రెండోవ బహుమతి పొందింది. బహుమతుల ప్రదానోత్సవంలో భాగంగా విన్నర్ జోష్ డ్రాగన్స్ టీంకు ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్ రూ.30వేల ట్రోఫీ అందజేశారు. అదేవిధంగా రన్నర్ సర్దార్ స్ట్రైకర్ టీంకు వార్డు సభ్యులు జవాహర్ లాల్ నాయక్ రూ.20వేలు జ్ఞాపికను అందజేశారు. గ్రౌండ్ మేనేజ్‌మెంట్ కోసం స్థానిక సర్పంచ్ తులసి రామ్ నాయక్ రూ.25 వేలు అందజేసినట్టు టోర్నమెంట్ నిర్వాహకులు తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ శేఖర్ గౌడ్, నాయకులు దుద్య నాయక్, రాందాస్ నాయక్, హీరాసింగ్ నాయక్, స్టాలిన్ కిషన్ నాయక్, తులసి రామ్ నాయక్, రవి పాల్గొన్నారు.



జేపీ దర్గాకు బస్సు ప్రారంభించిన సర్పంచ్



నవతెలంగాణ-ఆమనగల్

అఫ్జల్ గంజ్ నుంచి జహంగీర్ పీర్ దర్గా మీదుగా వయా మక్తమాధారం, కడ్తాల్ వరకు నూతనంగా ఆర్టీసీ బస్ సేవలను గురువారం మక్తమాధారం గ్రామంలో సర్పంచ్ ముద్వెంటి సులోచన సాయిలు స్థానిక నాయ కులతో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అఫ్జల్ గంజ్, జేపీ దర్గా, రావిచేడ్, మక్తమాధారం మీదుగా కడ్తాల్ వరకు నిత్యం రెండు ట్రిప్పులు బస్సు నడుస్తుందని ఈ అవకాశాన్ని దర్గాకు వెళ్లే భక్తులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా నూతనంగా జేపీ దర్గాకు బస్సును ఏర్పాటు చేసిన మహేశ్వరం డిపో మేనేజర్ మోహన్‌రెడ్డికి, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ కృష్ణ తో పాటు ఆర్టీసీ సిబ్బందికి, సర్పంచ్‌తో పాటు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు మంజుల చంద్రమౌళి, మాజీ సర్పంచ్ యాట నర్సింహ ముదిరాజ్, ఉపసర్పంచ్ గణేష్, ఏఎంసీ డైరెక్టర్లు లాయఖ్ అలి, నర్సింహ గౌడ్, స్థానిక జర్నలిస్టు రామక్రిష్ణ, వార్డు సభ్యులు యాదగిరి, మహేష్ గౌడ్, జనీల్ కుమార్, నాయకులు శ్రీనివాస్ గౌడ్, బొద్దు కృష్ణయ్య, చందు, నరేష్, సాయిలు, చెన్నయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి ఆమరణ నిరాహార దీక్ష

- చందన వెళ్లి భూ నిర్వాసితులు

నవతెలంగాణ-షాబాద్

తమకు న్యాయం జరిగే వరకూ ఆమరణ నిరాహార దీక్షలు చేపడుతామని చందనవెల్లి భూ నిర్వాసితులు అన్నారు. గురువారం ఈ సందర్భంగా భూ నిర్వాసితులు మాట్లాడుతూ తమకు నష్టపరిహారం అందించాలని నెలల తరబడి నిరసనలు, రిలే నిరాహార దీక్షలు చేపట్టినా అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు న్యాయంగా అందాల్సిన పరిహారం అక్రమంగా దోచేసిన అక్రమార్కులకు అధికారులు, ప్రజాప్రతినిధులు వంతపాడుతూ తమకు అన్యాయం చేశారని ఆందోళన వ్యక్తం చేశారు. తమ జీవితానికి ఆధారమైన భూములు కోల్పోయిన పరిహారం అందక తాము బతికి ఉన్న శవంలా జీవిస్తున్నా మన్నారు.తమకు పరిహారం అందితేనే తమ జీవితాలు సాగుతాయని లేకుంటే తినలేని పరిస్థితిలో ఉన్నామని ఆవేదన వ్యక్తం చేశారు.



తమకు న్యాయం జరగాలని చేసే పోరాటంలో ప్రాణాలను కూడా విడవడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. అందుకోసమే శుక్రవారం నుంచి ఆమరణ నిరాహార దీక్ష చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భూ నిర్వాసితుల సంఘం అధ్యక్షులు నీరటి ఆంజనేయులు, గూడూరు జంగయ్య, అనంతం, సుప్పాలి నర్సింలు, దయాకర్, రాంబాబుగౌడ్, సలీం, చెంద్రయ్య భూషన్, బేగరి బాలమణి, అంజయ్య, పాల్గొన్నారు.

ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు





నవతెలంగాణ-ఆమనగల్

ఆమనగల్ కడ్తాల్ మండల కేంద్రాలతో పాటు ఆయా గ్రామాల్లో గురువారం 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈసందర్భంగా ఆయా ప్రభుత్వ కార్యాలయాల వద్ద సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. సీఐ జాల ఉపేందర్, ఏఎంసీ చైర్మెన్ నాలాపురం శ్రీనివాస్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ గంప వెంకటేష్ గుప్తా, తహసీల్దార్ జ్యోతి, ఎంపీడీఓ ఫారూఖ్ హుసేన్, ఎస్ఐ సుందరయ్యతో పాటు ఆయా శాఖల అధికారులు తమ కార్యాలయాల వద్ద జాతీయ పతాకాలను ఆవిష్కరించి వందనం సమర్పించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు నేనా వత్ అనురాధ పత్యనాయక్, ఎంపీపీ నేనావత్ అనిత విజయ్ కుమార్, వైస్ ఎంపీపీ జక్కు అనంత్ రెడ్డి, రైతు సమన్వయ కమిటీ మండల అధ్యక్షులు నిట్ట నారాయణ, కడ్తాల్‌లో జడ్పీటీసీ సభ్యులు జర్పుల దశరథ్ నాయక్, ఎంపీపీ కమ్లి మోత్యా నాయక్, వైస్ ఎంపీపీ ఆనంద్, తహసీల్దార్ మురళీకృష్ణ, ఎంపీడీవో రామకృష్ణ, ఎస్ఐ హరిశంకర్ గౌడ్, సర్పంచ్ గూడూరు లక్ష్మీనరసింహరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు యాట నర్సింహ ముదిరాజ్, డైరెక్టర్లు లాయఖ్ అలి, సేవ్యా నాయక్, చేగూరి వెంకటేష్ తది తరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఇష్టంగా చదువుకని ఉన్నత స్థాయికి ఎదగాలి





నవతెలంగాణ-శంకర్‌పల్లి

విద్యార్థులు ఇష్టంగా చదువుకుని, ఉన్నత స్థాయిలో నిలవాలని మిర్జాగూడ గ్రామ సర్పంచ్, సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షులు రవీందర్‌గౌడ్ అన్నారు. శంకర్పల్లి మండలంలోని మిర్జాగూడ గ్రామపంచాయతీ అనుబంధ గ్రామమైన ఇంద్రారెడ్డి నగర్ కాలనీలో ఉన్న పాఠశాలలోని విద్యార్థులకు గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ఆటలు పోటీ నిర్వహించి, గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించడానికి శాయశక్తుల కృషి చేస్తామన్నారు. విద్యార్థులకు కావాల్సిన క్రీడా సామాగ్రి అందజేస్తామని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో శంకర్‌పల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ కురుమ వెంకటేష్, ఉపసర్పంచ్ శాంతి కిషన్ సింగ్, వార్డు సభ్యులు, వార్డు సభ్యులు పురం సురేందర్‌రెడ్డి, వై.ప్రవీణ్ కుమార్, వై.చిట్టెమ్మ, శారద, కమలమ్మ రాజుగౌడ్, శివకృష్ణ యాదవ్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

దేశంలో పేదరికం అంతమొందించాలి : ఎమ్మెల్యే



నవతెలంగాణ-షాద్‌నగర్

దేశంలో పేదరికం అంతమొందించాలని, పేదరికం తో చాలా మందికి సరైన విద్య అందడం లేదని ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు.గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా గురువారం పలు ప్రభుత్వ కార్యాలయాల్లో జెండా వందనంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ మాట్లాడుతూ దేశ పరిపాలనకు దిక్సూచి భారత రాజ్యాంగమని, రాజ్యాంగాన్ని అమలైన దినాన్ని జెండా నిర్వహిస్తున్నారని తెలిపారు. దేశంలో పేదరికం అంతమొందాలంటే ప్రతీ కుటుంబం అభివృద్ధి చెందాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఆర్డీవో రాజేశ్వరి, తహసీల్దార్ గోపాల్, ఎంపీడీవో వినయ్ కుమార్ మున్సిపల్ చైర్మెన్ నరేందర్, వైస్ చైర్మెన్ నటరాజన్, జడ్పీటీసీ వెంకటరామిరెడ్డి, ఎంపీపీ ఇద్రిస్, మార్కెట్ కమిటీ చైర్మెన్ మన్నె కవిత నారాయణ, షాద్‌నగర్ పట్టణ సీఐ నవీన్ కుమార్, కొత్తూరు సీఐ బాలరాజ్, మున్సిపల్ వైస్ చైర్మెన్ నటరాజన్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ హయాంలోనే మండలాల అభివృద్ధి

- ఎంపీపీ వై రవీందర్ యాదవ్

నవతెలంగాణ-కేశంపేట

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే తెలంగాణ రాష్ట్రంలో మండలాలు ఎంతో అభివృద్ధి చెందుతున్నాయని ఎంపీపీ వై రవీందర్ యాదవ్ అన్నారు. గురువారం కేశంపేట మండలం పాటిగడ్డ గ్రామంలో ఆయన సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్ర అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. మండలంలోని ప్రతీ గ్రామానికి బ్యూటీ రోడ్లు, గ్రామంలోని అన్నీ వీధులల్లో సీసీరోడ్లు నిర్మిస్తున్నట్టు తెలిపారు. సీఎం కేసీఆర్ ఎంతో ప్రతిష్టాత్మకంగా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి వాటిని అమలు పరుస్తున్నారని



వివరించారు. పాటిగడ్డ గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.9లక్షల 50వేల నిధులు మంజూరైనట్ట తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మురళిధర్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, నాయకులతోపాటు తదితరులు పాల్గొన్నారు.

పుడమి స్కూల్లో అలరించిన విద్యార్థుల క్లాసిక్ డాన్స్

నవతెలంగాణ-యాచారం

దినోత్సవ వేడుకల సందర్భంగా గురువారం మండల కేంద్రంలో ఉన్న పుడమి స్కూల్లో గణతంత్ర వేడుకల సందర్భంగా విద్యార్థినిల క్లాసిక్ డాన్స్ పలువురిని అలరించాయి. ఈ క్లాసిక్ డ్యాన్స్ లో చిన్నారుల దేశభక్తిని కలిగించే విధంగా ప్రదర్శించారు. ఇందులో భాగంగా



విద్యార్థుల తల్లిదండ్రులు డాన్స్‌లను తిలకించి ఆనందించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పుడమి స్కూలు ఉపాధ్యాయులు, అభినందించి, ప్రశంసాపత్రాన్ని అందజేశారు.

జిల్లా ఉత్తమ అవార్డు అందుకున్న ఎంపీడీవో



నవతెలంగాణ-మంచాల

74వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా మంచాల ఎంపీడీవో సీహెచ్ శ్రీనివాస్ జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్‌తో జిల్లా ఉత్తమ అవార్డు అందుకున్నారు.

శంకర్‌పల్లి మండలంలో జాతీయ జెండావిష్కరణ



గణతంత్ర దినోత్సవ సందర్భంగా గురువారం శంకర్పల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో వెంకయ్య జాతీయ జెండావిష్కరించారు. ఆయనతోపాటు ఎంపీపీ గోవర్ధన్‌రెడ్డి, తహసీల్దార్ నహీముద్దీన్, సుపరింటెండెంట్ రవీందర్, సీనియర్ అసిస్టెంట్ జూనియర్ అసిస్టెంట్, టైపిస్టు ,సిబ్బంది తదితరులు ఉన్నారు.



వీఆర్‌వన్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం

● అస్మత పూర్ సర్పంచ్ నౌసు ప్రవీణ్ కుమార్

నవతెలంగాణ-మంచాల

మండల పరిధిలోని అస్మతపూర్ అనుబంధ గ్రామమైన చాంద్‌ఖాన్ గూడలో వీఆర్‌వన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం రక్తదాన శిబిరం, ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయం అని సర్పంచ్ నౌసు ప్రవీణ్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదాన శిబిరం 65 మంది రక్త దానం చేయగా, మరో 60మందికి ఉచిత కంటి పరీక్షలు, 10 మందికి కంటి ఆపరేషన్ చేయడం జరుగుతుందన్నారు. అనంతరం 100 మంది వికలాంగులకు బస్సు పాసులు అందించినట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ లట్టుపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, వీఆర్‌వన్ ఫౌండేషన్ చైర్మన్ వెంకటేశ్వర్‌రెడ్డి, వైస్ చైర్మన్ గోగిరెడ్డి లచ్చిరెడ్డి, ఉపసర్పంచ్ గోడుగు రాధిక, బ్లడ్ బ్యాంక్ వైద్యులు గిరి యాదవ్, విజయ్ కుమార్, కృష్ణవేణి, పార్వతి, కంటి వైద్యులు ఎంఎస్ రెడ్డి, ఆర్టీసీ అధికారులు ఆంజనేయులు, శివరాజ్, శంకరయ్య, వీఆర్ వన్ ఫౌండేషన్ ఆర్గనైజర్ అష్వాల బాల్‌రాజ్, గ్రామ కోఆప్షన్ సభ్యులు గంట భిక్షపతి తదితరులున్నారు.

'ఆలయ అభివృద్ధికి కృషి చేస్తాం'



నవతెలంగాణ-షాబాద్

దేవాలయ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తామని జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి అన్నారు. గురువారం సర్దార్ నగర్ శివాలయం అభివృద్ధికి రూ.50 వేల చెక్కును గ్రామస్తులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివాలయంలో భక్తుల కోసం రూ.10 లక్షల నిధులతో మౌలిక సదుపాయాల కల్పన, సీసీరోడ్లు నిర్మించనున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ శేఖర్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ నర్సింగ్‌రావు, నాయకులు శ్రీనివాస్‌గౌడ్, బాల్‌రాజ్, వెంకటయ్య, హరీష్, శశాంత్‌రెడ్డి, కుమార్, పాండు, శ్రీశైలం, శేఖర్, అశోక్, మల్లేష్, శ్రీను ఉన్నారు.

అక్రమ బదిలీలను నిలపాలి

తపస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కాశిరావు , రమేష్



నవతెలంగాణ-మంచాల

ఉపాధ్యాయుల అక్రమ బదిలీలను వెంటనే నిలుపుదల చేయాలని తపస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కోట్ల కాశిరావు, పూజారి రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో విలేకర్లతో వారు మాట్లాడుతూ ఒక వైపు సాధారణ బదిలీలకు ప్రభుత్వం షెడ్యూలు విడుదల చేసి మరో వైపు ప్రభుత్వ పెద్దల అండదండలు కలిగిన ఉపాధ్యాయులకు ఎచ్ఆర్ఏ ప్రాంతాల్లోని వారికి అనువైన పాఠశాలలకు అక్రమ బదిలీలను చేయడాన్ని తపస్ రంగారెడ్డి జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఎంతో మంది ఉపాధ్యాయులు కొన్నేండ్లుగా పట్టణాలకు దూరంగా మారుమూల ప్రాంతాల్లోని పాఠశాలల్లో విధులు నిర్వహిస్తూ అనేక వ్యవ ప్రసాలకు ఓర్చి ,ప్రస్తుతం జరుగుతున్న బదీల్లో నైనా పట్టణాలకు దగ్గరగా ఉపాధ్యాయ ఉద్యోగ జీవితంలో ఒక్క సారైనా ఎచ్ఆర్ఏ ప్రాంతాల పాఠశాలల్లో తమకు స్థానం లభిస్తుందని ఆశపడు తుంటే, అక్రమ బదిలీలను చేయడం అన్యాయమన్నారు. కావున ప్రభుత్వం వెంటనే స్పందించి ఇలాంటి పైరవీలకు తావు లేకుండా అక్రమ బదిలీలను నిలుపుదల చేసి క్రమ పద్ధతిలో బదిలీలు నిర్వహించాలని కోరారు.లేని యెడల ఉపాధ్యాయులను ఏకం చేసి పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.

విద్యార్థులకు నోటు బుక్కుల పంపిణీ



నవతెలంగాణ-కొత్తూరు

గణతంత్ర దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు కో-ఆప్షన్ సభ్యులు లింగారం సురేష్ గౌడ్ బహుమతులు అందజేశారు. గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ఎస్సిపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఉపాధ్యాయులు పాటల పోటీలు నిర్వహించారు. అనంతరం గెలుపొందిన విజేతలకు నోటు బుక్కులు, ప్యాడులు తదితర స్టేషనరీ సామాగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అంబటి ప్రభాకర్, వార్డు సభ్యులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

నేటి విద్యార్థులే రేపటి భవిష్యత్తు కిరణాలు

● కాంగ్రెస్ సీనియర్ నాయకులు యెల్లారం శేఖర్ రెడ్డి



నవతెలంగాణ-కొత్తూరు

నేటి విద్యార్థులే రేపటి భవిష్యత్ ఆశా కిరణాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు యెల్లారం శేఖర్‌రెడ్డి అన్నారు. 74వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా గురువారం మండలంలోని సిద్ధాపూర్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నోటు బుక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి విద్యార్థులే రాబోవు రోజుల్లో దేశ సంపదని వారిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, యువకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

శరీరక దృఢత్వానికి క్రీడలు దోహదం





● చెవేళ్ల ఎంపీ గడ్డం రంజీత్‌రెడ్డి

నవతెలంగాణ-చేవెళ్ల

శరీరక దృఢత్వానికి క్రీడలు ఎంతోగానో ఉపయోగపడతాయని చేవెళ్ల ఎంపీ గడ్డం రంజిత్‌రెడ్డి, స్థానిక సంస్థల ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి అన్నారు. గురువారం చేవెళ్ల మండల కేంద్రంలోని పట్నం మహేందర్‌రెడ్డి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. సందర్భంగా వారు కళాశాలలో స్పోర్ట్స్ కాంప్లెక్స్, గర్ల్స్ హాస్టల్ భవనాలను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నతమైన లక్ష్యాలను సాధించిన తర్వాత పేద ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని విద్యార్థులకు సూచించారు. పేదలకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యంగా పట్నం మహేందర్ రెడ్డి జనరల్ ఆస్పత్రి కృషి చేస్తుందన్నారు. కిడ్నీ సంబంధిత వ్యాధులతో బాధ పడే వారికి అతి తక్కువ ఖర్చుతో డయాలసిస్ సేవలు అందజేస్తున్నట్టు గుర్తు చేశారు. అదేవిధంగా చుట్టూ పక్క గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్నం మహేందర్ రెడ్డి ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ డీన్, ప్రిన్సిపాల్ జోయరాని, వైస్ ప్రిన్సిపాల్ రాజేశ్వర్‌రావు, సీనియర్ ఫ్యాకల్టీ రాజారెడ్డి, మేనేజర్ నాగేశ్వర్ రావు, అనస్థీషియ వైద్యురాలు సునీత, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మాసన్నగారి మణిక్యారెడ్డి, నాయకులు రఘువీర్ రెడ్డి, వైద్యులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు





నవతెలంగాణ-చేవెళ్ల

చేవెళ్ల నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు. చేవెళ్లలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై ఎమ్మెల్యే కాలే యాదయ్య జాతీయ జెండాను ఎగరవేశారు. ఆర్డీవో కార్యాలయంపై వేణు మాధవరావు, ఎంపీపీ విజయలక్ష్మి జెండాను ఎగురవేసి గౌరవ వందనం స్వీకరించారు. తహసీల్దార్ శ్రీనివాసులు, ఏసీపీ రవీందర్, సీఐ వెంకటేశ్వర్లు, ఏడీ కార్యాలయంపై ఏడీఏ రమాదేవి, సీడీపీవో శోభారాణి, ఫైర్ అధికారి భిక్షపతి డాక్టర్ రాజశేఖర్,డీఈ జగన్‌రెడ్డి, ఆర్‌డబ్ల్యుఎస్ డి రాజేశ్వరరావు,పీఏసీఎస్ కార్యాలయం పై దేవర వెంకట్ రెడ్డి, చేవెళ్ల సర్పంచ్ బండారు శైలజారెడ్డి వారి వారి కార్యాలయాలపై జెండా ఎగురవేశారు అంబేద్కర్ విగ్రహం వద్ద ఆ సంఘం అధ్యక్షులు ప్రవీణ్, బాబు జగ్జీవన్‌రావు విగ్రహం వద్ద సంఘం నాయకులు జాతీయ జెండావిష్కరించారు. పలుచోట్ల ఎమ్మెల్యే యాదయ్య పాల్గొని మాట్లాడుతూ... దేశం కోసం ప్రాణాలిచ్చిన మహనీయులు ఆశయాలను ఎప్పటికీ మరవద్దన్నారు. గ్రామాల్లో జాతీయ జెండా ఆవిష్కరణ చేవెళ్ల మండలంలోని 37 గ్రామాల్లో జాతీయ జెండావిష్కరించారు. మండలంలోని ఆయా ప్రభుత్వ,ప్రయివేటు పాఠశాలల్లో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు జెండావిష్కరించారు. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాల్లో చేపట్టి పలువురిని అలరించారు.

ఉత్తమ తహసీల్దార్‌గా రాములు, ఎంపీడీవోగా శరత్ చంద్రబాబు





నవతెలంగాణ-కొత్తూరు

ఉద్యోగ విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందజేసినందుకు గుర్తింపుగా ప్రతి ఏటా గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ తహసీల్దార్‌గా రాములు, ఎంపీడీవో శరత్‌చంద్రబాబులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. మండలంలోని తహసీల్దార్‌గా పని చేస్తున్న రాములు, ఎంపీడీవో శరత్ చంద్రబాబు, కొత్తూరు మున్సిపాలిటీలో పనిచేస్తున్న కంప్యూటర్ ఆపరేటర్ బాల రాజు, పారిశుధ్య కార్మికురాలు అంజమ్మలకు వారి సేవలకు గుర్తింపుగా గురువారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా కలెక్టర్ అమోయ్ కుమార్ ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, మండల ప్రజలు వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

ప్రజలకు మరింత సేవలందిస్తాం



విధి నిర్వహణలో ఉద్యోగ ధర్మాన్ని కచ్చితంగా నిర్వహించి ప్రజలకు చేసిన సేవలకు గుర్తింపుగా కలెక్టర్‌తో ప్రశంసా పత్రం అందుకోవడం సంతోష ంగా ఉంది. ఈ ప్రశంసాపత్రం అందుకోవడంతో తనపై మరింత బాధ్యత పెరిగింది. ఉద్యోగ ధర్మాన్ని పాటిస్తూ సాయి శక్తుల పేద ప్రజలకు మరింత సేవలు అందజేస్తాను. ప్రశంసాపత్రం అందజేసిన ఉన్నతాధికారులకు ధన్యవాదాలు.

తహసీల్దార్ రాములు

విద్యార్థులకు బహుమతులు పంపిణీ



నవతెలంగాణ-మంచాల

మండల పరిధిలోని చిత్తాపూర్ ప్రభుత్వ పాఠశాలలో జన సందేశ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రీడల్లో గెలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేసినట్టు మాజీ వైస్ ఎంపీపీ దన్నే భాషయ్య తెలిపారు. గురువారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో 74వ గణతంత్ర వేడుకల సందర్భంగా నిర్వహించిన క్రీడల్లో గెలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొడ్డు నాగరాజుగౌడ్, ఉప సర్పంచ్ రేణుక రవి, ఎస్ఎంసీ చైర్మన్ చింతక్రింది కృష్ణ, ప్రధానోపాధ్యాయులు ముంతాజ్ భేగం, పీఏసీఎస్ డైరెక్టర్ వింజమూరి రాంరెడ్డి, వృత్తి సంఘాల నాయకులు రావుల జంగయ్య, వార్డు సభ్యులు శ్రీనివాస్, జిలమోని శర్మ, సరిత, ధనలక్ష్మి ఉపాధ్యాయులు తదితరులున్నారు.

పదో తరగతి విద్యార్థులు ఉన్నత మార్కులు సాధించాలి



● జడ్పీటీసీ మర్రి నిత్యనిరంజన్‌రెడ్డి

● ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్ పంపిణీ

నవతెలంగాణ-మంచాల

విద్యార్థులు మంచిగా చదువుకుని పదో తరగతి పరీక్షల్లో ఉన్నత మార్కులు సాధించాలని జడ్పీటీసీ మర్రి నిత్య నిరంజన్‌రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని రంగాపూర్, అంబోతండా పాఠశాలల్లో పదోవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఎంఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత స్టడీ మెటీరియల్ అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో పదోవ తరగతి తెలుగు, ఇంగ్లీష్ మీడియం చదువుతున్న విద్యార్థులకు గత కొన్నేండ్లుగా ఉచిత ఆల్ఇన్‌వన్ స్టడీ మెటీరియల్ అందిస్తున్నట్టు గుర్తుచేశారు.అందులో భాగంగానే రంగాపూర్, అంబోతండా గ్రామాల్లో పదో తరగతి విద్యార్థులకు అందజేసినట్టు తెలిపారు. విద్యార్థులు మంచిగా చదువుకుని ఉన్నత మార్కులు సాధించి ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు, పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో రంగాపూర్ సర్పంచ్ దబ్బికార్ మమత అజయ్ బాస్, ఎంపీటీసీ నర్సింగ్ అనిత వెంకటేష్ గౌడ్, పల్లాటి జయనందము, వేదిరే మధుసూదన్‌రెడ్డి, మండల కో-ఆప్షన్ సభ్యులు ఎండీ వాజిద్, ఎంఎస్ఆర్ యువసేన అధ్యక్షులు టేకుల కమాలాకర్ రెడ్డి, టీమ్ సభ్యులు ఇటుకల గోవర్ధన్‌రెడ్డి, మోర చరణ్ ముదిరాజ్, హరి లాల్, శివగౌడ్, శ్రీకాంత్‌గౌడ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులున్నారు.

కొత్తూరులో ఘనంగా గణతంత్ర దినోత్సవం



నవతెలంగాణ-కొత్తూరు

మండలంలోని పలు గ్రామాల్లో 74వ గణతంత్ర దినోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రాములు, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ పిన్నింటి మధుసూదన్‌రెడ్డి, పోలీస్ స్టేషన్‌లో ఇన్‌స్పెక్టర్ బాలరాజు, మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్, తిమ్మాపూర్‌లో కౌన్సిలర్ కొస్గి శ్రీనివాస్, ఎంపీటీసీ చింతకింది రాజేందర్ గౌడ్, పెద్దగుట్టతండాలో గిరిజన నాయకులు నేనావత్ గోపాల్ నాయక్, ఆయా గ్రామ పంచాయతీల్లో గ్రామ సర్పంచులు జాతీయ జెండావందనం చేసి పలువురికి స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ ఎమ్మె శ్రీలతా సత్య నారాయణ, వైస్ ఎంపీపీ శోభా లింగం నాయక్, ఎంపీడీవో శరత్ చంద్రబాబు, మున్సిపల్ వైస్ చైర్మెన్ డోలి రవీందర్, బీఆర్ఎస్ నాయకులు బాతుక దేవేందర్ యాదవ్, కమ్మరి జనార్దన్ చారి, పలువురు అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



పురవీధుల్లో రెపరెపలాడిన మువ్వన్నెల జెండా



నవతెలంగాణ-షాబాద్

షాబాద్ మండలంలో గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. గురువారం షాబాద్ మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, ఆయా రాజకీయ పార్టీ కార్యాలయాలు, ఆస్పత్రులు, యువజన సంఘులు, అంగన్‌వాడీ కేంద్రాలు, తదితర కార్యాలయాలపై జాతీయ జెండా రెపరెపలాడింది. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సైదులుగౌడ్, మండల పరిషత్ కార్యాలయంపై ఎంపీడీవో అనురాధ, ఎంపీపీ కోట్ల ప్రశాంతమహేందర్‌రెడ్డి పాల్గొన్నారు. పీఏసీఎస్ కార్యాలయంలో చైర్మన్ శేఖర్‌రెడ్డి, పోలీసు స్టేషన్ ఇన్‌స్పెక్టర్ గురువయ్యగౌడ్, సర్దార్ నగర్ మార్కెట్ కమిటీలో చైర్మెన్ నర్సింగ్‌రావు, వ్యవసాయ కార్యాలయంపై వెంకటేశం, విద్యుత్ కార్యాలయంపై ఏఈ నరేందర్, మండలంలోని 41 గ్రామ పంచాయతీ కార్యాలయలపై ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు జాతీయ జెండాలను ఎగరావేశారు.కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కందుకూరులో గణతంత్ర దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-కందుకూరు

74 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా కందుకూరు మండలంలో వివిధ గ్రామాల్లో, జాతీయ జెండా ఆవిష్కరించారు. ఆర్డీవో కార్యాలయం ఆవరణలో ఆర్డీవో సూరజ్ కుమార్, తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో తహసీల్దార్ మహేందర్ రెడ్డి, ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఎంపీపీ మందజ్యోతి, ప్రాథమిక సహకార సంఘం కార్యాలయం ఎదుట చైర్మన్ దేవరశెట్టి చంద్రశేఖర్, కందుకూరు పోలీస్ స్టేషన్ కార్యాలయం ఎదుట సీఐ కృష్ణంరాజు,బీఆర్ఎస్ కార్యాలయం ఎదుట ఆ పార్టీ మండల అధ్యక్షులు మన్నె జయేంద్, జాతీయ జెండా ఎగరవేశారు. ఈ కార్యక్రమాలలో జెడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, ఎంపీటీసీ రాజశేఖర్‌రెడ్డి, నేదునూరు మోడల్ హై స్కూల్ ఆవరణలో ప్రిన్సిపాల్ శ్రీధర్, జాతీయ జెండా ఆవిష్కరించారు. నేదునూర్‌లో సర్పంచ్ కాసుల రామకృష్ణారెడ్డి, కొత్తగూడాలో సర్పంచ్ సాదా మల్లారెడ్డి, కందుకూరులో శమంత కమణీ, అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో వివిధ గ్రామాలలో జాతీయ జెండా ఆవిష్కరించారు. విద్యార్థుల నృత్య ప్రదర్శనతో పాటు, క్రీడల్లో పాల్గొన్న విద్యార్థులకు ఆయా పాఠశాలలో బహుమతులు ప్రదానం చేశారు.

శంకర్‌పల్లి ఏపీవో నాగభూషణంకు జిల్లా స్థాయిలో ఉత్తమ అవార్డు



నవతెలంగాణ-శంకర్‌పల్లి

గణతంత్ర దినోత్సవం సందర్భంగా గురువారం శంకర్‌పల్లి ఏపీవో నాగభూషణంకు జిల్లాస్థాయిలో ఉత్తమ ఉద్యోగిగా జిల్లా కలెక్టర్‌తో అవార్డు అందుకున్నాడు. ఈ సందర్భంగా కందుకూరి నాగభూషణం మాట్లాడుతూ శంకర్పల్లి మండలంలో ఏపీఓగా బాగా పనులు చేయించి నందుగాను జిల్లా కలెక్టర్ తన పనిని గుర్తించి తనను ఎంపిక చేసి, గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లాలోనే ఉత్తమ ఉద్యోగిగా అవార్డు అందించడం సంతోషకరంగా ఉందన్నారు.

శంకర్‌పల్లిలో రెపరెపలాడిన మువ్వనజెండా





నవతెలంగాణ-శంకర్‌పల్లి

74వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని గురువారం శంకర్పల్లి మండలంలోని ప్రభుత్వ, ప్రయివేట్ కార్యాలయాల్లో మువ్వన్నెల జెండాలు రెపరెపలాడాయి. శంకర్పల్లి తహసీల్దార్ కార్యాలయం ఎదుట తహసీల్దార్ నయీముద్దీన్ జెండావిష్కరించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఎదుట ఎంపీడీవో వెంకయ్య జెండా విష్కరించారు. మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ జ్ఞానేశ్వర్ జెండా ఆవిష్కరించారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో సీఐ మహేష్‌గౌడ్, మార్కెట్ కమిటీ కార్యాలయావరణలో చైర్మన్ పాపారావు, సొసైటీ కార్యాలయం ఎదుట చైర్మన్ శశిధర్‌రెడ్డి, రాయదుర్గ సొసైటీ కార్యాలయంలో చైర్మన్ అరవింద్ రెడ్డి, మోకిలా సొసైటీ చైర్మన్ గోపాల్, వివిధ గ్రామాల్లో గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచులు, యువజన సంఘాల కార్యాలయాల్లో సంఘాల అధ్యక్షులు, ప్రభుత్వాస్పత్రి ఎదుట డాక్టర్లు, ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలలో ఆయా ప్రిన్సిపాల్, ప్రధానోపాధ్యాయులు, జెండాలు ఆవిష్కరించారు.



శంకర్‌పల్లి : మున్సిపల్ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ పురస్కరించుకొని కమిషనర్ ఆర్. జ్ఞానేశ్వర్, మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్, వైస్ చైర్మన్ వెంకటరామిరెడ్డి, కౌన్సిలర్లు ,సిబ్బంది కలిసి జాతీయ జెండావిష్కరించారు.

ఆయుష్మాన్ భారత్‌లో నమోదు చేసుకోండి : సర్పంచ్



నవతెలంగాణ-షాబాద్

తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరూ ఆయుష్మాన్ భారత్ నమోదు చేసుకోవాలని చర్లగూడ కౌకుంట్ల పుష్పమ్మ అన్నారు. గురువారం మండల పరిధిలోని చర్లగూడ గ్రామంలో కేవైసీ సెంటర్లో నమోదు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరూ ఆయుష్మాన్ భారత్ నమోదు చేసుకోవాలన్నారు. ఇందు కోసం గ్రామాల్లో కేవైసీ నడుస్తుందని అర్హులైనవారందరూ కేవైసీ చేయించుకోవాలన్నారు. ఆయుష్మాన్ భారత్ ద్వారా రూ. 5లక్షల వరకు వైద్య సదుపాయం పొందవచ్చునని తెలిపారు. రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ, ఆయుష్మాన్ భారత్ స్కీములను కలిపి అమలు చేస్తున్నట్టు వెల్లడించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కౌకుంట్ల రాజేందర్‌రెడ్డి, ఎంపిటీసీ మధుకర్‌రెడ్డి, సీఎస్సీ ఆపరేటర్స్, గ్రామస్తులు ఉన్నారు.

వాడవాడలా గణతంత్ర దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-పెద్దేముల్

74వ గణతంత్ర దినోత్సవ వేడుకలను గురువారం పెద్దేముల్ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయం ఎదుట తహసీల్దార్ విద్యాసాగర్ రెడ్డి, ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఎంపీపీ అనురాధ రమేష్, విద్యావనరుల కేంద్రం ఎదుట ఎంపీడీవో లక్ష్మయ్య, డ్వాక్రా భవనం ఎదుట ఏపీవో బాలయ్య, పెద్దేములు సొసైటీ కార్యాలయం ఎదుట చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ నర్సింలు, పశు వైద్య భవనం ఎదుట డాక్టర్ వెంకట్ రాజ్, విద్యుత్ కార్యాలయం ఎదుట లైన్ ఇన్స్‌పెక్టర్ రఘునందన్, తపాల కార్యం వద్ద సిబ్బంది, పోలీస్ స్టేషన్ ఎదుట సబ్ ఇన్స్‌పెక్టర్ అబ్దుల్ రావుఫ్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎదుట మెడికల్ ఆఫీసర్ డాక్టర్ బుచ్చిబాబు, గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట సర్పంచ్ విజయమ్మ, మహిళా భవనం ఎదుట శోభా రాణి, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయులు శాంతప్ప, బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయురాలు మల్లమ్మ, సీపీఎస్ పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయులు నరసింహ, స్వామి వివేకానంద పాఠశాల ఆవరణలో ప్రిన్సిపల్ జయంతి, శ్రీవాణి విద్యా మందిర్ పాఠశాల ఆవరణలో ప్రిన్సిపల్ శివానందం, గ్రంథాలయం కార్యాలయం ఎదుట గ్రంథ పాలకుడు కృష్ణ, స్వామివివేకానంద విగ్రహంవద్ద అధ్యక్షులు గోపాలకృష్ణ, ఏబీవీపీ ఆధ్వర్యంలో మౌనేశ్వర్‌చారి, అంబేద్కర్ విగ్రహంవద్ద అధ్యక్షులు బాల్‌రాజ్, ఛత్రపతి శివాజీ విగ్రహం వద్ద ఉపాధ్యక్షులు శేఖర్, బాబు జగ్జీవన్ రావ్ విగ్రహం వద్ద కోళ్ల గోపాల్, బ్యాంక్ ఆఫ్ బరోడా కార్యాలయం ఎదుట మేనేజర్, తెలంగాణ బ్యాంకు వద్ద మేనేజర్ సాయికుమార్, గాంధీ విగ్రహం వద్ద పెండ్యాల వెంకటేశం మువ్వన్నెల జెండాను ఎగరవేశారు. వివిధ గ్రామాల్లో సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, వివిధశాఖల అధికారులు, వివిధ యువజన సంఘాల నాయకులు జాతీయ జెండాను ఎగరవేశారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు వివిధ శాఖల అధికారులు, యువజన సంఘాల సభ్యులు, విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధికి కృషి



• **సర్పంచ్ కృష్ణ**

నవతెలంగాణ-దోమ

పాఠశాల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని సర్పంచ్ కృష్ణ అన్నారు. మండల పరిధిలోని దాదాపూర్ సర్పంచ్ కృష్ణ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. పాఠశాలలకు అవసరమైన సౌకర్యాలను సమకూరుస్తూ తనవంతు కృషిచేస్తానని తెలిపారు. రెండ్ల కింద పాఠశాలా సమావేశపు కార్యక్రమాలు జరుపుకోవడానికి ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు సర్పంచ్ తన సొంతంగా రూ.20 వేలు ఖర్చులతో సౌండ్ సిస్టంను డొనేట్ చేశారు. దాదాపూర్ గ్రామ సీపీస్ ప్రాథమిక పాఠశాలకు ఈ సందర్భంగా తన సొంతంగా రూ.10 వేలు ఖర్చులతో సౌండ్ సిస్టంను డొనేట్ చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పాఠశాల చైర్మన్‌లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం



నవతెలంగాణ-దోమ

మండల పరిధిలోని అనంతరెడ్డిపల్లిలో బుడిగ్య జంగం దస్తయ్య అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న ఉమ్మడి రంగారెడ్డి డీసీసీబీ చైర్మన్ మనోహర్ రెడ్డి తన నాయకుల ద్వారా రూ. 5 వేలు అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లక్ష్మీ నారాయణ గౌడ్, అఖిల్, వార్డ్ మెంబర్ రాజిరెడ్డి, అజహరుద్దీన్, గోవర్ధన్ రెడ్డి, రాములు, భరత్ రెడ్డి పాల్గొన్నారు.

మండలంలో 74వ గణతంత్ర దినోత్సవం వేడుకలు





నవతెలంగాణ-దారుర్

74వ స్వతంత్ర దినోత్సవ సందర్భంగా సరస్వతి గుడికి ఎంపీటీసీ శ్వేతా నరోత్తంరెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో పాఠశాల అభివృద్ధిలో భాగంగాగ్రామ సర్పంచ్ కిరణ్ కుమార్‌రెడ్డి, పాఠశాలకు సౌండ్ సిస్టంని ఇప్పిస్తానని ప్రకటించారు. నాగారంలోని డీఎస్‌పీ అధ్యక్షుడు ఏం శ్రీనివాస్ మహారాజ్, పాఠశాలకు పేరు బోర్డు నిర్వహించారు. కొండా విశ్వేశ్వర్ రెడ్డి ట్రస్ట్ వారు పదోతరగతి పరీక్షల్లో మొదటి స్థానంలో ఉత్తీర్ణత సాధించిన వారికి రూ.1500 ప్రైజ్ మనీగా ప్రకటించారు.

మైలారంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



మండల కేంద్రంలోని మైలారం ప్రాథమిక పాఠశా లలో గణతంత్ర దినోత్సవం వేడుకలో ఘనంగా నిర్వ హించారు. కార్యక్రమంలో సర్పంచ్ బి.బాబ్యానాయక్, ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి గ్రామపెద్దలు, యువ కులు కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు.అనంతరం ఆట, పాటల్లో విజేతలుగా నిలిచి విద్యార్థులకు బహు మతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు, మేఘన, అస్మా సుల్తానా, ఉపసర్పంచ్ పి. వెంకటయ్య, గ్రామ పంచాయతీ కార్యదర్శి మమత, పాఠశాల చైర్మన్ ఎం.దేవేందర్, వార్డుసభ్యులు వి.రాజు, రిపోర్ట్ ఎం. అనిల్ కుమార్, సేవాలాల్ యూత్ ప్రసి డెంట్ రాథోడ్ దేవేందర్, గ్రామస్తులు, యువకులు పాల్గొన్నారు.

అంత్యక్రియలకు ఆర్థికసాయం



నవతెలంగాణ-కుల్కచర్ల

కుల్కచర్ల మండలం చాపలగూడెం గ్రామానికి చెందిన ట్రాఫిక్ పోలీస్ గండి శ్రీనివాస్ రోడ్డు ప్రమాదంలో మరణించారు. గురువారం విషయం తెలుసుకున్న కేఎస్‌అర్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు రాజేశ్వరమ్మ చాపల గూడెం గ్రామానికి చేరుకుని మానవతా దృక్పథంతో స్పందించి మృతదేహానికి సందర్శించి నివాళులర్పించారు. శ్రీనివాస్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ అంత్యక్రియలకు రూ.10 వేల ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో అఖిలభారత గిరిజన సమైక్య రాష్ట్ర ఉపాధ్యక్షులు కుల్కచర్ల మాజీ సర్పంచ్ డాక్టర్ జానకి రామ్, చాపలగూడెం సర్పంచ్ లక్ష్మణ్ ముదిరాజ్, ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

'విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి'



నవతెలంగాణ-దోమ

పదో తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని బీఎంఆర్ యువనాయకుడు గోవర్ధన్ తెలిపారు. 74వ గణతంత్ర దినోత్సవ సంద ర్భంగా మండల పరిధిలోని ఐనపూర్ జడ్పీహె చ్ఎస్ పాఠశాలలో పదో తరగతి విద్యార్థుల పైన ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. పరీక్షలో 10/10 ఉత్తీర్ణత సాధిస్తే రూ.10 వేల బహు మతి, 9.5 పైన అందరికీ వచ్చిన రూ. 5 వేల బహుమతి బీఎంఆర్ ఫౌండేషన్ తరపున అందజేస్తామని హామీనిచ్చారు. సర్పంచ్ మల్లేషం, ఉపసర్పంచ్ బుగ్గయ్య, జనా ర్దన్ గౌడ్, సుభాన్, హెచ్ఎం రామకృష్ణ, ఉపా ధ్యాయులు పాల్గొన్నారు.

ఇష్టపడి చదివితేనే ఉన్నత స్థాయి

• **విశ్రాంత ఉపాధ్యాయులు సి.బిచ్చిరెడ్డి**

నవతెలంగాణ-దోమ



కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగవచ్చని విశ్రాంత ఉపాధ్యాయులు సి.బిచ్చిరెడ్డి అన్నారు. మండల కేంద్రానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయులు సి.బిచ్చిరెడ్డి, దోమ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి ఫలితాల్లో 10/10 వచ్చే విద్యార్థులకు రూ.10 వేలు ప్రోత్సాహకంగా ప్రధానోపాధ్యాయులకు పురందాస్ అందజేశారు. అనంతరం పూర్వపు విద్యార్థులు బెస్తలక్ష్మణ్, మాణిక్యం, రమేష్ చదువు నేర్పిన గురువులు సి. బిచ్చిరెడ్డి, గురునాథ్ రెడ్డిలకు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ కే.రాజిరెడ్డి, ఉపసర్పంచ్ గోపాల్‌గౌడ్, పాఠశాల చైర్మన్ జ్యోతి, ప్రధానోపాధ్యాయులు పురందాస్, మాజీ జడ్పీటీసీ లక్ష్మయ్య, ఉపాధ్యాయులు, నాయకులు పాల్గొన్నారు.

వివాహానికి హాజరైన ఎమ్మెల్యే



నవతెలంగాణ-కోట్‌పల్లి

మండల పరిధిలోని బార్వాద్ గ్రామానికి చెందిన కొత్తపల్లి వెంకట్‌రెడ్డి కుమారుడు ఎల్లారెడ్డి వివాహాహం మోమిన్‌పేట్ మండల కేంద్రంలోని ఏజేఆర్ ఫంక్షన్ హాల్లో జరిగింది. ఈ వివాహానికి వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ హాజరై వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో సర్పంచ్ వెంకటేష్ యాదవ్, పీఏసీఎస్ చైర్మన్ రాంచందర్ రెడ్డి, ఉపసర్పంచ్ సంగారెడ్డి, నాయకులు మహేందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, రవీందర్‌రెడ్డి, పాండు రంగారెడ్డి, జెనార్ధన్ రెడ్డి, గోపాల్ రెడ్డి, నాగిరెడ్డి, గౌరీ శంకర్, ఆశ్విన్ రెడ్డి, మైనోద్దీన్, సుధాకర్ రెడ్డి, ప్రవీణ్ కుమార్, ఏసు, భీమయ్య పాల్గొన్నారు.



బషీరాబాద్ మండలంలో ఘనంగా 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-బషీరాబాద్





'రాజ్యాంగ స్ఫూర్తిని నేటి తరాలకు తెలపాలి'

నవతెలంగాణ-దోమ

మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో 74 గణతంత్ర దినోత్సవ వేడుకల్లో మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, సర్పంచులు పాల్గొని జాతీయ జెండాను గ్రామస్తులు, నాయకులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం సర్పంచ్ కే. రాజిరెడ్డి, విద్యార్థులకు నోట్‌బుక్స్ అందజేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మల్లేషం, మండల అధ్యక్షులు గోపాల్‌గౌడ్, మాజీ జడ్పీటీసీ లక్ష్మయ్య, ఆయాశాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



మండలం పట్లూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థుల విన్యాసం

నవతెలంగాణ-మర్పల్లి

ఉపాధ్యాయ బదిలీలు ఆపకపోతే ఉద్యమిస్తాం

- టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గోపాల్ నాయక్, వెంకటప్ప

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

జీవోకు వ్యతిరేకంగా రంగారెడ్డి జిల్లాకు దొడ్డిదారిన ఉపాధ్యాయ బదిలీలు జరుగుతున్నాయని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గోపాల్ నాయక్, వెంకటప్ప అన్నారు. వెంటనే అక్రమ బదిలీలను ఆపాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం ఇబ్రహీంపట్నంలో విలేకరులతో మాట్లాడుతూ.. ఇతర ప్రాంతాల నుంచి రంగారెడ్డి జిల్లాకు పైరవీలతో వస్తున్న బదిలీలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. దొడ్డి దారిన జరిగే బదిలీలను రద్దు చేయాలన్నారు. పారదర్శకంగా బదిలీలు చేసుకో వాలన్నారు. సంఘాల పంచాయతీతో ప్రభుత్వానికి చెడ్డపేరు తేవద్దన్నారు. అధికారులు, ప్రభుత్వమే పారదర్శకతకు పాతరేసి పైరవీ బదిలీలకు తెరతీస్తే మౌనంగా ఎలా ఉంటామని ప్రశ్నించారు. ముఖ్యంగా రంగారెడ్డి జిల్లాలో ప్రభుత్వ పెద్దల అండదండలతో నగరశివారు ప్రాంతాల్లోని బడులకు దొడ్డి దారి ఉత్తర్వులు తెచ్చుకొని మారుమూల ప్రాంతాల్లో పని చేస్తున్న ఉపాధ్యా యుల ఆశలపై నీళ్లు చల్లడం సబబు కాదన్నారు. ఉపాధ్యాయ సంఘాలతో జరిపిన చర్చలలో పారదర్శకంగా బదిలీలు చేస్తామని చెప్పి ప్రభుత్వమే పారదర్శకతకు తూట్లు పొడవడం నష్టదాయకమన్నారు. పైరవీ బదిలీలు ఆపాలి లేకపోతే జిల్లా వ్యాప్తంగా అన్యాయానికి గురైన ఉపాధ్యాయులందరినీ సంఘటితం చేస్తామన్నారు. వెంటనే ఈ అక్రమ బదిలీలను రద్దు చేయాలన్నారు.

పేద విద్యార్థులకు అండగా బీఎల్ఎమ్ ఫౌండేషన్

- బీఎల్ఎం ఫౌండేషన్ ఛైర్మన్ బోడ చంద్రప్రకాశ్
- తులేకలాన్‌లో పది విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ



నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రుల కలలు నిజం చేయాలని బీఎల్ఎం ఫౌండేషన్ ఛైర్మన్ బోడ చంద్రప్రకాశ్ అన్నారు. చదువుకు పేదరికం అడ్డు కాకూడదన్న సంకల్పంలో నుంచి పుట్టిన బీఎల్ఎమ్ ఫౌండేషన్ ప్రతి పేద విద్యార్థికీ అండగా నిలుస్తోందని చెప్పారు. తమ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ప్రారంభించిన ఈ ఫౌండేషన్ ద్వారా పేదప్రజలకు సేవచేయనున్నట్టు తెలిపారు. అందులో భాగంగానే గురువారం మండల పరిధిలోని తులేకలాన్‌లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాము చిన్నతనంలో చదువుకునేందుకు ఎంతో కష్టపడ్డామని గుర్తు చేశారు. అలాంటి కష్టం నేటి పేద విద్యార్థులకు రాకూడదనే ఉద్దేశ్యంతో బీఎల్ఎమ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు సేవచేయనున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో ఫౌండేషన్ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. తులేకలాన్‌లో పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించే విద్యార్థులకు రూ.10116, ద్వితీయ బహుమతి కింద రూ.5016 లు అందజేయనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్‌వీ నాయకులు కొంకని విజయ్‌కుమార్, యువజన సంఘాల నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రవి శంకర్‌కు ప్రశంసాపత్రం



నవతెలంగాణ-తాండూరు

74వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా గురువారం జిల్లా కలెక్టర్ నిఖిల చేతుల మీదుగా తాండూరు జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రవిశంకర్ ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. జిల్లా ఆస్పత్రి, మాతా శిశు ఆరోగ్య కేంద్రం తాండూర్, ఆస్పత్రుల విభాగంలో 2022 సంవత్సరం నందు ప్రతిభవంతమైన సేవల ద్వారా విశిష్ట కృషిని గుర్తిస్తూ ఆయనకు ప్రశంసా పత్రాన్ని అందజేశారు.

తాండూర్‌లో ఘనంగా 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు





- పాల్గొన్న ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి
- వాడవాడలా రెపరెపలాడిన ముఫ్వన్నెల జెండా

నవతెలంగాణ-తాండూరు

మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలని తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి అన్నారు. తాండూరులో గురువారం 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డి జాతీయ జెండాను ఎగరవేశారు. ఆర్డీవో కార్యాలయంలో ఆర్డిఓ అశోక్‌కుమార్, డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ శేఖర్‌గౌడ్, పోలీస్‌స్టేషన్‌లో సీఐ రాజేందర్‌రెడ్డి, రూరల్ పోలీస్ స్టేషన్‌లో సీఐ రాంబాబు, వివిధ పార్టీ కార్యాలయాల వద్ద పార్టీ అధ్యక్షులు, మున్సిపల్ పరిధిలోని వివిధ వార్డుల్లో ఆయా వార్డుల కౌన్సిలర్లు జాతీయ జెండాను ఎగరవేశారు. తాండూరు జూనియర్ కాలేజీ, గంగోత్రి స్కూల్‌లో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.









ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు





నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

ఇబ్రహీంపట్నం మండలంతోపాటు గ్రామాల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రామ్ మోహన్ జాతీయ జెండా ఎగురవేశారు. విద్యార్థులకు బుక్స్ అందజేశారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ జైరామ్ విజయ్ జెండా ఆవిష్కరించారు. ఉప్పరిగూడ గ్రామ పంచాయతీ వద్ద సర్పంచ్ల సంఘం జిల్లా అధ్యక్షుడు బూడిద రాంరెడ్డి జెండా ఆవిష్కరించారు.





సీపీఐ(ఎం) కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

74వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఇబ్రహీంపట్నంలోని సీపీఐ(ఎం)కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండాను ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సామెల్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తుందని చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి సీహెచ్ జంగయ్య, ఇబ్రహీంపట్నం మున్సిపల్ కార్యదర్శి సీహెచ్ ఎల్లేష్, రైతు సంఘం మండల కార్యదర్శి ముసిలయ్య, కార్యదర్శి రామకృష్ణరెడ్డి, సీఐటీయూ నాయకులు బుగ్గరాములు, యాదగిరి, నర్సింహా, ఎస్ఎఫ్ఐ నాయకులు చరణ్, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉద్యోగులకు అవార్డులు



నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

రంగారెడ్డి జిల్లాలో గణతంత్ర దినోత్సవాన్ని పురష్కరించుకుని తెలంగాణ అడిషనల్ ప్రోగ్రాం అధికారుల సంఘం స్టేట్ జనరల్ సెక్రెటరీ కందుకూరి నాగభూషణం ఉత్తమ అధికారిగా ఎంపికయ్యారు. అదే విధంగా ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి బి.శ్రీనివాస్ ఎంపికయ్యారు. జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు.



విద్యార్థులకు రాజ్యాంగం పుస్తకాలు అందజేత

నవతెలంగాణ - మాడ్గుల

మాడుగుల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 74వ గణతంత్ర దినోత్సవంను పురస్కరించుకొని విద్యార్థులకు రాజ్యాంగ పుస్తకాలను పంపిణీ చేశారు. రాష్ట్ర ప్రయివేటు హాస్పిటల్ బాధిత సంఘం అధ్యక్షుడు, హైకోర్టు న్యాయవాది, ఉడుతల జగన్, అంతర్జాతీయ మానవ హక్కుల అధ్యక్షుడు తెలంగాణ బొల్లి మహేందర్‌లు సుమారు 200 భారత రాజ్యాంగ పుస్తకాలను విద్యార్థులకు అందజేశారు.



సంక్షేమ పథంలో జిల్లా ముందుకు వెళ్తుంది





- వికారాబాద్ కలెక్టర్ నిఖిల
- పెండింగ్‌లో ఉన్న ధరణి సమస్యలకు త్వరలోనే పరిష్కారం
- గణతంత్ర దినోత్సవ వేడుకలలో జాతీయ జెండా ఆవిష్కరించిన కలెక్టర్

నవతెలంగాణ-వికారాబాద్ ప్రతినిధి

అభివృద్ధి, సంక్షేమ పథంలో జిల్లా మరింత ముందుకు వెళ్తుందని జిల్లా కలెక్టర్ నిఖిల అన్నారు. గురువారం మొదటిసారి జిల్లా నూతన సమీకృత కార్యాలయం ఆవరణలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ నిఖిల జిల్లా పోలీసు శాఖ నుంచి గౌరవ వందనం స్వీకరించి, జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జిల్లా అభివృద్ధి సంక్షేమం పట్ల ప్రసంగించారు. భారత ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా తయారు చేయబడి, ఆమోదించబడిన భారత రాజ్యాంగం 1950 జనవరి 26న అమలులోకి వచ్చిన ఈ రోజును మనం గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటున్నాము అంటూ ప్రసంగం మొదలు పెట్టిన ఆమె, జిల్లాలో చేపట్టిన అభివద్ధి కార్యక్రమాలను శాఖల వారిగా తెలియజేశారు.

జిల్లాలో విజయవంతంగా కొనసాగుతున్న కంటి వెలుగు

వికారాబాద్ జిల్లా 20 మండలాలు, 510 రెవెన్యూ గ్రామాలు, 580 గ్రామ పంచాయతీలు, 4 మున్సిపాలిటీలతో 9,46,109 మంది జనాభా కలిగి ఉంది. జిల్లాలో 2022-23 సంవత్సరానికి గాను 6,284 కేసీఆర్ కిట్లు అందజేసినట్టు తెలిపారు. అలాగే 14,099 మంది గర్భిణులకు సేవలు అందించగా, అందులో 12,853 గర్భిణుల ప్రసవాలు ప్రభుత్వ ఆస్పత్రుల్లో జరిగాయి. తెలంగాణ డయాగ్నోస్టిక్ సెంటర్ ద్వారా ఇప్పటి వరకు జిల్లాలో 79,103 మందికి వివిధ రకాల ఆరోగ్య పరీక్షలను నిర్వహించారు. ఆరోగ్య శ్రీ పథకం కింద జిల్లాలో ఇప్పటి వరకు 9,720 మందికి రూ.2 కోట్ల 14 లక్షల విలువ గల వైద్య సేవలను అందించడమైనది. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కంటి వెలుగు కార్యక్రమం జిల్లాలో విజయవంతంగా జరుగుతుంది. ఇప్పటి వరకు 42 పరీక్షా కేంద్రాల ద్వారా 28 నెల 287 మందికి కంటి పరీక్షలు జరుపగా, వారిలో 5,040 మందికి కళ్ల అద్దాలు ఇచ్చాం.

అభివృద్ధి, సంక్షేమ పథకాలు భేష్

సమగ్ర అభివృద్ధి, మెరుగైన సేవలు లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె, పట్టణ ప్రగతి కార్యక్రమాలు, జిల్లాలోని మౌలిక సదుపాయలైన శ్మశాన వాటిక, స్మృతి వనాలు, పిల్లలకు పెద్దలకు ఆహ్లాదకరమైన పార్కులు, పచ్చదనం కోసం నర్సరీల ఏర్పాటు, మొక్కల పెంపకం, డంపింగ్ యార్డులు, ప్రభుత్వ భవనాలకు మరమ్మతులు చేపట్టాం. అలాగే ఈ ఏడాది హరితహారం కార్యక్రమంలో భాగంగా అటవీ శాఖ ఆద్వర్యంలో జిల్లాలో ఇప్పటి వరకు 37 లక్షల 55 వేల మొక్కలను వివిధ శాఖల ద్వారా 292.70 ఎకరాలలో నాటాం. అనంతగిరి అడవిలో 750 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న సహజ సిద్ధ ఔషధ మొక్కలను కాపాడుటకు తగు చర్యలు తీసుకున్నాం. జిల్లా ప్రజలకు మిషన్ భగీరథ పథకం ద్వారా ప్రతి ఇంటికి తాగునీరును అందిస్తున్నాం. జిల్లాలో మొత్తం 97 రైతు వేదికలను రూ.19 కోట్ల 89 లక్షల ఖర్చుతో నిర్మించి, అందుబాటులోకి తెచ్చారు. పౌర సరఫరాల శాఖ, పశు సంవర్దన శాఖ, మత్స్య శాఖ, సంక్షేమ కార్యక్రమలు, గ్రామీణ అభివృద్ధి, మహిళా శిశు సంక్షేమం, సంక్షేమ పథకాలు, ఎస్సీ సంక్షేమం, దళితబందు పథకం, ఎస్టీ సంక్షేమం, బీసీ సంక్షేమం, మైనారిటీ సంక్షేమం, విద్యా రంగం, ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్స్ ఇలా అన్ని శాఖల ద్వారా ప్రజలకు ప్రభుత్వం అన్నిరకాలుగా సహాయ, సహకారం అందిస్తుందని జిల్లా కలెక్టర్ నిఖిల తెలిపారు.

త్వరలోనే ధరణి సమస్యలకు పరిష్కారం

ధరణి పోర్టల్ ద్వారా ఇప్పటి వరకు 61,608 దరఖాస్తులు వచ్చాయని తెలిపిన కలెక్టర్, ఇందులో 54763 దరఖాస్తులు పూర్తిగా పరిష్కరించాం. మిగతా 6845 దరఖాస్తులు అతిత్వరలో పరిష్కరిస్తాం. కాబట్టి రైతులు భయపడొద్దని భరోసా ఇచ్చారు. అలాగే జిల్లాలోని 578 గ్రామ పంచాయతీలకు గాను 541 గ్రామ పంచాయతీలలో గ్రామీణ క్రీడా ప్రాంగణంలు నిర్మించుటకు స్థలాలను గుర్తించాం. ఇందులో 381 గ్రామీణ క్రీడా ప్రాంగణంలు పూర్తి చేశాం. 27 గ్రామీణ క్రీడా ప్రాంగణంల పనులు పురోగతిలో ఉన్నవి. ఈ ఏడాది జిల్లాలో 155 అగ్ని ప్రమాదాలు జరుగగా, అగ్నిమాపక శాఖ ద్వారా రూ.4 కోట్ల 45 లక్షల 15 వేలు విలువ గల ఆస్తులను కాపాడారు. అగ్ని ప్రమాదాలలో రెస్క్యూ టీం వారు 11 మంది ప్రాణాలు కాపాడాం. జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణలో పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తుంది. మహిళలకు పూర్తి భద్రత, రక్షణ కల్పించే విషయంలో పోలీసు యంత్రాంగం భరోసా కేంద్రం ద్వారా తీసుకున్న చర్యలు మంచి ఫలితాలు ఇస్తున్నాయని జిల్లా కలెక్టర్ నిఖిల ప్రసంగించారు. అనంతరం వివిధ పాఠశాలల విద్యార్థులు జాతీయ గీతాలతో ప్రదర్శించిన నృత్యాలను తిలకించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులకు ప్రశంస పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా అధికారులు పాల్గొన్నారు.











గౌసోద్దీన్‌కు సేవా పతకం బహుకరణ



నవతెలంగాణ-శేరిలింగంపల్లి

గచ్చిబౌలి పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న మొహమ్మద్ గౌసోద్దీన్ సైబరాబాద్ జాయింట్ సీపీ అవినాష్ మహంతి చేతుల మీదుగా సేవా పథకం తీసుకున్నారు. ఆయనను సైబరాబాద్ సీపీ స్టీఫెన్ రవీంద్ర అభినందించారు.

నేతాజీనగర్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-శేరిలింగంపల్లి

గచ్చిబౌలి డివిజన్ నేతాజీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా త్రివర్ణ పతాకాన్ని కాలనీ అధ్యక్షులు భేరీ రామచందర్ యాదవ్ ఎగురవేశారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం మన స్వేచ్ఛ స్వాతంత్రానికి ప్రతీక. భారతదేశంలోని ప్రతి పౌరుడు బాధ్యతగా తమ వంతు స్వేచ్ఛ స్వాతంత్రాన్ని అనుభవిస్తూ దేశాన్ని మునుముందుకు తీసుకెళ్లాలని సూచించారు. అసోసియేషన్ ఉపాధ్యక్షులు రాయుడు, ఎండి కమ్మర్ పాష, రవి సింగ్ వినాయక్, సాగర్ శర్మ, అన్నదొర, బాలరాజ్ నాయక్, కుమార్ నాయక్, రవి నాయక్, అబ్దుల్ హబ్, కే రాము యాదవ్, లల్లు, యూత్ ప్రెసిడెంట్ భేరీ శ్రీనివాస్ యాదవ్, ప్రధాన కార్యదర్శి డీజే భవన్, లవణాచారి, శ్రీకాంత్, నాగరాజు, భేరీ చంద్రశేఖర్ యాదవ్, బన్నీ, బాలు, కాలనీపెద్దలు, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

హఫీజ్‌పేట్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-శేరిలింగంపల్లి

హఫీజ్‌పేట్ డివిజన్ ఓల్డ్ హఫీజ్‌పేట్ గ్రామం చౌరస్తా వద్ద రంగారెడ్డి జిల్లా బీజేవైఎం ప్రధాన కార్యదర్శి కైతాపురం జితేందర్ ప్రజాపతి అధ్వర్యంలో 74వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా శేరిలింగంపల్లి అసెంబ్లీ బీజేపీ నాయకులు గజ్జల యోగానంద్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ హఫీజ్‌పేట్ డివిజన్ అధ్యక్షులు శ్రీధర్‌రావు, బీజేపి ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీశైలం, బీజేపీ నాయకులు బాబురెడ్డి, రత్నాకుమార్, కృష్ణంరాజు, బీజేవైఎం నాయకులు శివాజి, సంజయ్‌గౌడ్, మహేష్‌గౌడ్, కుమార్, మనోజ్, సునీల్, జగ్దీష్, స్థానికులు పాల్గొన్నారు.

ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-శేరిలింగంపల్లి

గౌలిదొడ్డిలోని కాన్ఫిరేటర్ కార్యాలయంలో గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి జాతీయ జెండా అవిష్కరణ చేశారు.

ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-శేరిలింగంపల్లి

మియాపూర్ డివిజన్‌లోని మక్తాలో బీజేపీ నాయకులు గుండె గణేష్‌ముదిరాజ్ ఆధ్వర్యంలో రాష్ట్ర నాయకులు రవికుమార్ యాదవ్ జెండావిష్కరణ చేశారు.

ఉన్నత లక్ష్యాలతో రాణించాలి

- 1200 గురుకులాల ఏర్పాటు
- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాలతో రాణించాలని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. 74గణతంత్ర దినోత్సవాన్ని పురష్కరించుకుని ఇబ్రహీంపట్నం సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో జెండావిష్కరణ చేశారు. విద్యార్థుల నుంచి గౌరవ వందనాన్ని స్వీకరించారు. విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి పెద్దపీట వేస్తుందని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం 12వందల గురుకులాలను ఏర్పాటు చేసిందని చెప్పారు. జిల్లాలోనే ఇబ్రహీంపట్నం గురుకులాన్ని మొదటి స్థానంలో నిలపాలని కోరారు. అనంతరం విద్యార్థులకు ఉలెన్ బ్లాకెట్స్, బ్యాగ్స్ పంపిణీ చేశారు. ఎంపీపీ పంది కృపేష౯, ఏఎంసీ చైర్మన్ ఏర్పుల చంద్రయ్య, పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ బాలరాజ్, ప్రిన్సిపాల్ కృష్ణయ్య, తదితరులున్నారు.



ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు


జెండావిష్కరిస్తున్న కౌన్సిలర్ పత్తి శ్రీకాంత్‌రావ్, పాల్గొన్న నాయకులు.


గౌలిదొడ్డిలో జెండావిష్కరిస్తున్న చైర్‌పర్సన్ రేఖాయాదగిరి.


కార్పొరేషన్ ఆఫీసు ఎదుట జెండా ఆవిష్కరిస్తున్న మేయర్, కమిషనర్.


మణికొండలో పాల్గొన్న బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ ఆర్కే.


నార్సింగి మున్సిపల్ ఆఫీసు ఎదుట పాల్గొన్న పాలకవర్గ సభ్యులు, కమిషనర్.


ఖానాపూర్‌లో పాల్గొన్న మాజీ సర్పంచులు, నాయకులు.


గండిపేట్ 16 : కోకాపేట్‌లో జెండావిష్కరిస్తున్న కౌన్సిలర్ గంగిడి శివారెడ్డి, పాల్గొన్న కౌన్సిలర్లు


జెండావిష్కరిస్తున్న మార్కెట్ చైర్మెన్ దూడల వెంకటేష్‌గౌడ్, పాల్గొన్న పాల్గొన్న డైరెక్టర్లు.


జెండావిష్కరణలో పాల్గొన్న చైర్‌పర్సన్, కౌన్సిలర్లు.


నార్సింగి వార్డు ఆఫీసులో జెండావిష్కరణలో కోటిగారి ఉషమ్మ మున్సిపల్ కార్మికులు


లార్డ్స్ ఇంజనీరింగ్ కాలేజీలో యాజమాన్యం.


కలెక్టర్ చేతుల మీదిగా అవార్డు అందుకుంటున్న లచ్చిరాం.


కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న హరితహారం సూపర్‌వైజర్ శ్రీకాంత్.


నార్సింగిలో పాల్గొన్న వైస్ చైర్మెన్ గోర్ల వెంకటేష్‌యాదవ్.


జెండావిష్కరిస్తున్న కో-ఆప్షన్ సభ్యులు మాలకీరత్నం.


వట్టినాగులపల్లిలో నాయకులతో జెండావిష్కరిస్తున్న చైర్‌పర్సన్ రేఖా.


మణికొండ ఆఫీసులో పాల్గొన్న పాలక వర్గ సభ్యులు, కమిషనర్.

- వాడవాడాలా రెపరెపలాడిన జాతీయ జెండా
- పాల్గొన్న ప్రజాప్రతినిధులు నాయకులు, అధికారులు

నవతెలంగాణ-గండిపేట్

నగరశివారులోని మున్సిపాలిటీలో గణతంత్ర దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. కాలనీలు, వార్డులు, ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాలో ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రజా సంఘాల నాయకులు పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. నార్సింగి మున్సిపల్ ఆఫీసులో చైర్‌పర్సన్ దార్గుపల్లి రేఖాయాదగిరి, నార్సింగి వార్డు ఆఫీసులో 17 వార్డు కౌన్సిలర్ కె.ఉషమ్మ, హిమాయత్‌సాగర్ లార్డ్ ఇంజనీరింగ్ కాలేజీలో కాలేజీ యాజమాన్యం, ప్రిన్సిపాల్ నర్సింలుతో కలిసి జాతీయ జెండాను ఎగరేశారు. నార్సింగి శానిటేషన్ అధికారి లచ్చిరాం, నార్సింగి మున్సిపల్ హరితహారం సూపర్‌వైజర్ సీహెచ్ శ్రీకాంత్‌కు జిల్లా కలెక్టర్ అవార్డు అందజేశారు. నార్సింగి ఆరో వార్డు కౌన్సిలర్ పత్తి శ్రీకాంత్‌రావ్ బాబుజగ్జీవన్ రావ్ కమ్యూనిటీ హాల్ ఎదుట జాతీయ జెండాను ఎగురవేశారు. గౌలిదొడ్డి వివేకనందనగర్ కాలనీలో చైర్‌పర్సన్ రేఖాయాదగిరి, బండ్లగూడ కార్పొరేషన్ కార్యాలయంలో కమిషనర్ వేణుగోపాల్‌రెడ్డితో కలిసి మేయర్, మణికొండ మున్సిపాలిటీలో బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ రామకృష్ణారెడ్డి, నార్సింగి 16 వార్డులో వైస్ చైర్మెన్ గొర్ల వెంకటేష్ యాదవ్, దర్గా ఖలిజాఖాన్‌ల్లో కో-ఆప్షన్ సభ్యులు మాలకీరత్నం, నార్సింగి మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ సత్యబాబుతో కలిసి పాలకవర్గ సభ్యులు, వట్టినాగులపల్లి గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులతో కలిసి చైర్‌పర్సన్ రేఖాయాదగిరి, మణికొండ మున్సిపల్ ఆఫీసులో పాలకవర్గ సభ్యులు, ఖానాపూర్ గ్రామంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షులు రామేశ్వరం నర్సింహా, మాజీ ఎంపీపీ తలారి మల్లేష్, కౌన్సిలర్ గున్నాల అమరేందర్‌రెడ్డితో కలిసి కోకాపేట్ గ్రామంలో కమ్యూనిటీ హాల్, ప్రభుత్వ పాఠశాలలో కౌన్సిలర్ గంగిడి శివారెడ్డి ఆధ్వర్యంలో నార్సింగి మార్కెట్ కమిటీ ఆఫీసు వద్ద చైర్మెన్ దూడల వేంకటేష్ గౌడ్, వైస్ చైర్మెన్ మేకల ప్రవీణ్‌యాదవ్, సీబీఐటీ ఇంజనీరింగ్ కాలేజీలో ప్రిన్సిపాల్ రవీందర్‌రెడ్డి, గంధంగూడ మొదటి వార్డుల్లో మేయర్ మహేందర్ గౌడ్, కార్పొరేటర్ తలారి చంద్రశేఖర్, కాంగ్రెస్ యువనాయకులు తలారి ప్రేంకుమార్‌తో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. మొదటి వార్డు పేదల బస్తీలో మొదటి వార్డు కార్పొరేటర్ తలారి చంద్రశేఖర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.


గండిపేట్ 19 : బృందావన్ కాలనీలో జెండావిష్కరిస్తున్న మేయర్ పాల్గొన్న కాలనీవాసులు.


పేదల బస్తీలో జెండావిష్కరిస్తున్న కార్పొరేటర్ తలారి చంద్రశేఖర్, పాల్గొన్న బస్తీ వాసులు.


సీబీఐటీ కాలేజీలో జెండావిష్కరిస్తున్న ప్రిన్సిపాల్ రవీందర్‌రెడ్డి

మీర్‌పేట్ మేయర్‌పై అవిశ్వాస తీర్మానం?

- జోరందుకున్న క్యాంపు రాజకీయాలు
- బీఆర్ఎస్, బీజేపీ వేరువేరుగా అవిశ్వాసానికి పావులు కదుపుతున్న అసమ్మతులు
- మూడేండ్ల పదవి కాలం ముగియడంతో అసమ్మతుల హడావిడి







నవతెలంగాణ - మీర్ పేట్

మున్సిపల్ కార్పొరేషన్‌లో పాలకవర్గం ఏర్పడి మూడేండ్లు పూర్తి అవుతుండటంతో మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో మేయర్‌పై అవిశ్వాసానికి కార్పొరేటర్లు సిద్ధం అవుతున్నారు. అధికార బీఆర్ఎస్, ప్రతిపక్ష బీజేపీ కార్పొరేటర్లు మేయర్ పై అవిశ్వాసానికి వేరువేరుగా పావులు కదుపుతున్నారు. మున్సిపల్ చట్టం- 2019 ప్రకారం పదవీకాలం మూడేండ్లు గడిస్తే మేయర్‌పై అవిశ్వాస తీర్మానం పెట్టె అవకాశం ఉంది. దీంతో ఎన్నోరోజులుగా మేయర్ భర్త ప్రవర్తన, ఇతర విషయాలపై గుర్రుగా ఉన్న కార్పొరేటర్లు అవిశ్వాస తీర్మానం ప్రవేశ పెట్టడానికి ఒకవైపు అధికార బీఆర్ఎస్ మరోవైపు ప్రతిపక్ష పార్టీ బీజేపీ ఎత్తుకు పైఎత్తులు వేస్తున్నారు. మున్సిపల్ చట్టంలో అవిశ్వాస తీర్మానానికి మూడేళ్లుగా ఉన్న దాన్ని నాలు గళ్లు పొడిగిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేసిన రాష్ట్ర గవర్నర్ తమిళిసై దానికి ఆమోదం తెలుపకపోవ డంతో పాత చట్టమే అమలులో ఉంటుంది. కాబట్టి అసంతృప్తిగా ఉన్న కార్పొరేటర్లు అవిశ్వాస తీర్మానం పెట్టేందుకు ఎవరికి వారు ప్రయత్నాలు చేస్తున్నారు.

అంతా ఆ నలుగురిదే పెత్తనం..

మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో కొంతకాలం గా జోరుగా గ్రూపు రాజకీయాలు జరుగుతున్నాయి. కార్పొరేషన్, పార్టీలోనూ ఆ నలుగురిదే పెత్తనం నడు స్తుండటంతో కార్పొరేటర్లు అసహనం, అసమ్మతితో నిరుత్సాహంగా ఉన్నారు. కార్పొరేషన్‌లో పదవులు, కాంట్రాక్టులు, కమీషన్లు, అభివృద్ధి పనుల్లో సైతం వారి పెత్తనమే ఉండటంతో తిరుగుబాటు జెండా ఎగరవేసేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. మేయర్, ఇతర నాయకుల తీరుపై పలుమార్లు స్థానిక మంత్రి మాట్లాడిన ప్రయోజనం లేకపోవడంతో అవిశ్వాసానికి సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే రెండు దఫాలుగా సమావేశం సైతం అయ్యారని కార్పొరేషన్ రాజకీయ వర్గాల్లో చర్చలు జరుగుతున్నాయి.

అవిశ్వాస తీర్మానంపై అధిష్ఠానం ఆలోచన...

మేయర్‌పై అవిశ్వాస తీర్మానానికి కార్పొరేటర్లు సన్నద్ధమవుతున్నట్లు తెలుసుకున్న మంత్రి సబితాఇం ద్రారెడ్డి అవిశ్వాస తీర్మానానికి విముఖతతో ఉన్నట్లు అధికార పార్టీ నాయకులు మాట్లాడుకుంటున్నారు. అయితే అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో కార్పొరేషన్‌లో మేయర్‌పై అవిశ్వాస తీర్మానం పెడితే ఆ ప్రభావం ఎలా ఉంటుందని ఆలోచనలు చేస్తున్న ట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. మేయర్ భర్త వ్యవహారశైలి మంత్రికి తలనొప్పిగా ఉండటంతో అసెంబ్లీ ఎన్నికల సమయంలో మేయర్‌ను మార్చితే ఏమైనా అసెంబ్లీ ఎన్నికలపై ప్రభావం పడుతుందా అనే కోణంలో ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది. అసమ్మ తులు లేకుండా ఉండేందుకు మేయర్‌ను మార్చి అందరిని కలుపుకొని వెళ్లే వ్యక్తిని పెడితే అసమ్మతులు లేకుండా అసెంబ్లీ ఎన్నికల్లో పనిచేసే అవకాశం ఉం టుందా.. లేక మొత్తానికి అవిశ్వాస తీర్మానం పెట్టకుం డా నివారించాలా..? అనే ఆలోచనలో ఉన్నట్లు తెలు స్తోంది. అయితే అధికార బీఆర్ఎస్ ఎక్కువ మంది నేతలు అవిశ్వాస తీర్మానానికే మొగ్గుచూపుతున్నట్లు పార్టీ కార్పొరేటర్లు, నాయకులు చెపుతున్నారు.

మేయర్ కుర్చీ కోసం ద్విముఖ పోటీ...

మేయర్ పదవి షెడ్యూల్ ట్రైబ్(ఎస్టీ) జనరల్ గా కేటాయించారు. గతంలో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో అధికార టీఆర్ఎస్ నుంచి ఇద్దరు(12వ డివిజన్ కార్పొరేటర్ ఇంద్రావత్ రవి నాయక్, 15వ డివిజన్ కార్పొరేటర్(ప్రస్తుత మేయర్) ముడావత్ దుర్గా దీప్ లాల్‌చౌహాన్, ప్రతిపక్ష పార్టీ(బీజేపీ) ఒకరు(29వ డివిజన్ కార్పొరేటర్ నీలా రవి నాయక్) గెలిచారు. బీఆర్ఎస్ నుంచి గెలిచిన ముడావత్ దుర్గా దీప్ లాల్ చౌహాన్ మేయర్ గా ఎన్నికయ్యారు. మేయర్‌గా ఎన్నికైన నాటి నుంచి మేయర్ భర్త స్థానిక కార్పొరేటర్లను పట్టించుకోకుండా వ్యవరిస్తున్నడంటూ ఆరోపణలు వినిపిస్తున్నాయి. సొంత పార్టీ కార్పొరే టర్లే అతనిపై నిప్పులపై ఉప్పు చల్లినట్లుగా చటపట మంటూ బహిరంగంగానే విమర్శలు చేస్తున్నారు. పదవీకాలం మూడు సంవత్సరాలు ఎప్పుడు పూర్తి అవుతాయని ఎన్నోరోజులుగా ఎదురుచూస్తున్న వారికి ఇప్పుడు సమయం వచ్చింది. ఇదే అదునుగా అధికార బిఆర్ఎస్ ప్రతిపక్ష బీజేపీ కార్పొరేటర్లు వేరువేరుగా అవిశ్వాసానికి సిద్ధమవుతున్నారని బహిరంగంగానే చర్చలు జరుగుతున్నాయి. కొత్తగా మేయర్ కుర్చీపై అధికార బీఆర్ఎస్ నుంచి 12వ డివిజన్ కార్పొరేటర్ ఇంద్రావత్ రవినాయక్, బీజేపీ నుంచి 29వ డివిజన్ కార్పొరేటర్ నీలా రవినాయక్‌లు పోటీ పడుతున్నారని సమాచారం. పార్టీ ఏదైనా సరే మేయర్‌ను మార్చాలనే ఉద్దేశ్యంతో ఇరు పార్టీలు అవిశ్వాస తీర్మానానికి గట్టిగానే సిద్ధమవుతున్నట్లు తెలుస్తుంది.

నేడో, రేపో కలెక్టర్‌కు అవిశ్వాస తీర్మానం నోటీసు ఇవ్వనున్న కార్పొరేటర్లు..?

నేటితో పాలకవర్గం పదవీకాలం మూడేండ్లు పూ ర్తి అవ్వడంతో బీఆర్ఎస్, ప్రతిపక్ష బీజేపీ అసమ్మతి కార్పొరేటర్లు మేయర్‌పై వేరువేరుగా కలెక్టర్ కు అవిశ్వాస తీర్మానం నోటీసులు ఇస్తున్నట్లు కొందరు అసమ్మతి కార్పొరేటర్లు చెబుతున్నారు. దాదాపు 35మంది అవిశ్వాస తీర్మానానికి సిద్ధంగా ఉన్నామని అందరూ స్వచ్ఛందంగా సంతకాలు చేశారని కార్పొరేటర్లు బహిరంగంగానే చెప్పుకుంటున్నారు. తప్పకుండా మేయర్‌పై అవిశ్వాస తీర్మానం నెగ్గుతుందని అసమ్మతి కార్పొరేటర్లు ధీమా వ్యక్తం చేస్తున్నారు. అవిశ్వాస తీర్మానం కేవలం మేయర్ పైనేనా.. లేక డిప్యూటీ మేయర్ పైన కూడా ప్రవేశ పెడతారా..? అవిశ్వాస తీర్మానం నెగ్గుతుందా.. వీగుతుందా..? వేచి చూడాలి మరి.

హెల్త్ క్యాంపులు ప్రజలకు ఉపయోగపడతాయి

- డీసీపీ శిల్పవల్లి



నవతెలంగాణ-శేరిలింగంపల్లి

హెల్త్ క్యాంప్‌ల నిర్వహణ ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందని మాదాపూర్ డీసీపీ శిల్పవల్లి అన్నారు. రిపబ్లిక్ డేను పురస్కరించుకొని గణేష్ స్థలి వద్ద జాతీయ పతాకావిష్కరణ చేశారు. అనంతరం నలగండ్ల హుడా కాలనీలో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫ్రీ హెల్త్ క్యాంప్‌ను డీసీపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ ఇలాంటి క్యాంప్‌ల నిర్వహణ చేసిన నిర్వాహకులను అభినందించారు. ఇలాంటి క్యాంపులు పేద, మధ్య తరగతి ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు. నలగండ్ల సిటిజెన్ ఆస్పత్రి డాక్టర్ల బృందం కాలనీవాసులకు ఉచిత కంటి పరీక్షలతో పాటు ఈసీజీ, బీపీ, షుగర్‌లతో పాటు పలురకాల పరీక్షలు నిర్వహించారు. వైద్యశిబిరంలో కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని వైద్య పరీక్ష లు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో నలగండ్ల హుడా కార్యదర్శి మధుసుదన్‌రావు, కరుణాకర్‌రెడ్డి, శ్రీధర్, ప్రకాష్, నాగేష్, విజయ్ దాకయ్య సునీత, విజయ, రంగవల్లి, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-శేరిలింగంపల్లి

మియాపూర్ బాస్ డిపో వద్ద టూ వీలర్స్ బైక్ రిపేయిర్ అసోసియేషన్ సభ్యులు ఫిరోజ్, ఇలియాజ్ షరీఫ్, ఖాజాలు ఏర్పాటు చేసిన జాతీయ జెండాను మైనారిటీ నాయకులు అన్వర్ షరీఫ్ జెండావిష్కరణ చేశారు.

ఘనంగా గణతంత్ర దినోత్సవం



నవతెలంగాణ - మీర్‌పేట్

గణతంత్ర దినోత్సవ సందర్భంగా బాలాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రంగారెడ్డి జిల్లా డిప్యూటీ డీఎంఎచ్ఓ డాక్టర్ గీత జాతీయ జెండాను ఆవిష్కరించారు. వైద్య అధికారి సౌమ్య, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఓం సాయి ఇంటర్ నెట్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవం

నవతెలంగాణ-వికారాబాద్ కలెక్టరేట్

వికారాబాద్ పట్టణంలోని ఫైర్ స్టేషన్ సమీపంలో గల ఓం సాయి ఇంటర్నెట్ ప్రొప్రైట ర్ ఆర్.అశోక్ ఆధ్వర్యంలో 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లా డుతూ భారత రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్క ర్ ఆశయాల కనుగుణంగా స్వతంత్రంగా, ఆర్థికంగా ఎదగాలనే లక్ష్యంతో స్వయం కృషితో జీవనోపాధి కల్పిస్తున్నామని అన్నారు. యువక ులు అంబేద్కర్ చూపిన ఆశలను అర్థం చేసుకుని వాటి గుణ గుణంగా పనిచేయాలని ఆయన అన్నారు. సొంతగా ఆలోచించాలని సూచించా రు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యుడు ఎం.రాజు, కే.గణేష్, ఆర్.అరవింద్, అశోక్, పి.రమేష్, సి.విశాల్, పి.అరుణ్, సమీర్, తదితరులు పాల్గొన్నారు.



రాజేంద్రనగర్ సర్కిల్‌లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



నవతెలంగాణ-రాజేంద్రనగర్

74వ గణతంత్ర దినోత్సవం వేడుకలు గురువారం రాజేంద్రనగర్ సర్కిల్లో ఘనంగా నిర్వహించారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అదేవిధంగా మైలార్‌దేవ్ పల్లి శివాజీ విగ్రహం దగ్గర, దుర్గ నగర్, గణేష్ నగర్, పద్మశాలిపురం, గగంపహాడ్, భవానికాలనీలో జరిగిన గణతంత్ర దినోత్సవంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎందరో అమరుల త్యాగ ఫలితం మనకు స్వాతంత్రం వచ్చిందని ఆయన అన్నారు. యువత మహనీయులైన ఆదర్శంగా తీసుకొ ని ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నాగార్జున ఉన్నత పాఠశాలలో గణతంత్ర, అక్షరాభ్యాస వేడుకలు



నవతెలంగాణ-శేరిలింగంపల్లి

శేరిలింగంపల్లి మండల పరిధిలోని రాయదుర్గం, దర్గా. నాగార్జున ఉన్నత పాఠశాలలో గణతంత్ర, అక్షరాభ్యాస వేడుకలు ఘనంగా నిర్వహించారు. వసంత పంచమి సందర్భంగా సరస్వతీ పూజ, చిన్నారులకు అక్షరాభ్యాసం దాని తర్వాత హెూమం చాలా ఘనంగా నిర్వహించారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా పిల్లలకు ఆటల పోటీల్లో గెలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. దేశభక్తి గేయాలకు డ్యాన్సులతో అందరినీ అలరించారు. ఇందులో పాఠశాల చైర్మన్ కృష్ణ, కరస్పాండెంట్ భరత్ కుమార్, ప్రిన్సిపాల్ సుందరి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

గణతంత్ర దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-మియాపూర్

గణతంత్ర వేడుకలు సందర్భంగా బీఆర్ఎస్ హఫీజ్‌పేట డివిజన్ నాయకులు ధాత్రిగౌడ్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం తను చదువుకున్న స్కూల్లో విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు పంపిణీ చేశారు.

అంగన్‌వాడీలో చిన్నారులకు అక్షరాభ్యాసం



నవతెలంగాణ - కుల్కచర్ల
వసంత పంచమిని పురస్కరించుకుని గురువారం కుల్కచర్ల మండలం అంగన్వాడీ కేంద్రంలో సరస్వతీ దేవి చిత్ర పటానికి పూల మాలలు వేసి చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. సర్పంచ్ సౌమ్య వెంకట్‌రామి రెడ్డి, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య, అంగన్వా డీ టీచర్లు పద్మమ్మ, అనసూయ, ఆయా పద్మ మ్మ, తల్లితండ్రులు, చిన్నారులు పాల్గొన్నారు.

ఏకపక్షంగా వ్యవహరిస్తున్న ఎంపీడీఓ, మండల స్థాయి అధికారులు



నవతెలంగాణ-దోమ
మండల ఎంపీడీఓ, మండల స్థాయి అధికారులు మైనార్టీల ప్రాతినిధ్యం వహిస్తున్న మండల కో ఆప్షన్ ఖాజాపాషను ఎటువంటి అధికారిక కార్యక్రమాలకూ 74వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణకు సంబంధించి తనకు ఆహ్వానం పంపలేదని మండల కో ఆప్షన్ సభ్యులు ఖాజాపాషా గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గతవారం కింద మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్‌లోన్ల విషయంలో ఎంపీడీఓను అడగగా సరైన సమాచారం ఇవ్వలేదనీ ఈ విషయంపై మండల స్థాయి అధికారులపై ఎంపీడీఓపైన తెలంగాణ మైనార్టీ కమిషన్ జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తానని తెలిపారు.

ఆలయ ప్రాంగణానికి స్థలాన్ని విరాళంగా ఇచ్చిన ఎంపీపీ



నవతెలంగాణ-ధారూర్
మండల కేంద్రంలోని నాగారంలోని ఎంపీపీ విజయ లక్ష్మి హనుమంత్ రెడ్డి, ధారూర్ రామ మందిర ప్రాంగణానికి తమ వంతు సహాయంగా 1800 గజాల స్థలం రూ. 10 లక్షల విలువున్న స్థలాన్ని విరాళంగా శ్రీ రామ మందిర ఆలయంపేరా రిజిస్ట్రేషన్ చేయించి కమిటీ నిర్వాహకులు చెనగా వీరేందర్ రెడ్డి, కోత్తకాపు గోవర్ధన్ రెడ్డి, వంతుల యాదయ్యకు అందించారు

నూతన దైవజనుల ఫెలోషిప్ ఎంపిక

నవతెలంగాణ-తాండూర్ రూరల్
తాండూర్ తాండూరు నియోజకవర్గంలోని తాండూరు బషీరాబాద్ యాలాల పెద్దముల్ మండలాల్లో దైవజనులుగా పనిచేస్తున్న పాస్టర్లు గురువారం రోజు తాండూర్ మండలం ఖాజాపూర్ గ్రామ సమీపాన వెలసిన మీరా కాల్ గాస్పల్ చర్చ్ ఆవరణలో సమావేశమై మరో నూతన ఫెలోషిప్ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. పాస్టర్ ఫెలోషిప్‌లో పాస్టర్స్ స్టీవెన్సన్ సతీష్ రవి కిషోర్. కత్తి విక్టర్ మోజస్ గౌడ్. నెహెమియా జోసెఫ్ మాణిక్యం. జేమ్స్ శ్రీనివాస్ ఈశ్వరయ్య సత్యం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



'పేద కుటుంబాలకు అండగా ఉంటాం'



నవతెలంగాణ-కుల్కచర్ల
పేద కుటుంబాలకు అండగా ఉంటానని బహుజన ముక్తి పార్టీ జిల్లా అధ్యక్షులు పా త్లావత్ గట్యా నాయక్ అన్నారు. కుల్కచర్ల మండలం గండిచేరువు తండాకు చెందిన అంబిక కొద్ది రోజుల కింద నిమోనియా అనే వ్యాధితో బాధపడుతూ మృతి చెందింది. బహుజన్ ముక్తి పార్టీ జిల్లా అధ్యక్షులు పాత్లావత్ గట్యానాయక్ గురువారం అంబిక కుటుంబ సభ్యులను పరామర్శించి కుటుంబానికి రూ.10 వేలు ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు రాథోడ్ శ్రీనివాస్ నాయక్, బహుజన్ ముక్తిపార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి నేనావత్ హరినాయక్, లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి గోవింద్ నాయక్, జిల్లా అధ్యక్షులు సూర్య నాయక్, భారతీయ విద్యార్థి మోర్చా జిల్లా అధ్యక్షులు అరుణ్ నాయక్, గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కేతావత్ గంగ్యానాయక్, చౌడాపూర్ మండల ధ్యక్షులు నేనావత్ వెంకటేష్ నాయక్, బహుజన్ ముక్తి పార్టీ దోమ మండల ధ్యక్షులు రవీందర్‌నాయక్, బీఎంపీ నాయకులు మోతిలాల్ నాయక్, తులసిరామ్ నాయక్, వెంకట్, అంబర్ సింగ్ పాల్గొన్నారు.

మండలంలో 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు





నవతెలంగాణ-యాలాల
యాలాల మండలంలో 74వ గణతంత్ర్య దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. గ్రామ గ్రామనా మువ్వన్నెల జెండా రెప రెపలాడింది. యాలాల తహసీల్దార్ కార్యాలయం దగ్గర తహసీల్దార్ గోవిందమ్మ, ఠాణా దగ్గర ఎస్ఐ అరవింద్, ఎంపీడీఓ ఆఫీస్ ఆవరణలో ఎంపీపీ బాలేశ్వర్, సహకార సంఘం దగ్గర ఆ సంఘం అధ్యక్షులు జి.సురేందర్ రెడ్డి, మండల కేంద్రం జీపీ దగ్గర సర్పంచ్ సిద్రాల సులోచన శ్రీనివాస్, మండల కేంద్రం అంబేద్కర్ విగ్రహం దగ్గర జిల్లా కేవీపీఎస్ అధ్యక్షులు ఉప్పలి మల్లయ్య జాతీయ జెండాను ఎగురవేశారు. గ్రామ పంచాయతీల కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కార్యాలయాల దగ్గర జెండాను ఎగుర వేశారు. మండల కేంద్రంలోని బాలుర, బాలికల, ఉన్నత పాఠశాలల ఆవరణలో విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమాల్లో పంచాయతీల కార్యదర్శులు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, అధికారులు, ప్రజా ప్రతి నిధులు, యువత, గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

'భారత రాజ్యాంగం ప్రతిష్టమైనది'



నవతెలంగాణ-తాండూర్ రూరల్
భారత రాజ్యాంగం ప్రతిష్టమైనదని కరణ్ కోట ఎస్సై మధుసూదన్ రెడ్డి అన్నారు. మండలంలో 74వ గణతంత్ర వేడుకలను పురస్కరించుకుని తాండూరు మండలం గౌతపూర్ సమీపనున్న మారుతి హైస్కూల్లో జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జగన్నాథ్ రెడ్డి ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా 74 వ గణతంత్ర దినోత్సవం వేడుకలు





నవతెలంగాణ- బంట్వారం
74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు మండలంలో ఘనంగా నిర్వహించారు. మండలం కేంద్రంలో పలువురు జాతీయ జెండాను ఆవిష్కరించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో బాలయ్య ఆధ్వర్యంలో మండల రెవెన్యూ కార్యాలయంలో తాహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో పీఏసీఎస్ కార్యాలయంలో చైర్మన్ రాంచంద్ర రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ ఆవరణలో స్థానిక సర్పంచ్ లావణ్య శ్రీనివాస్ ఆధ్వర్యంలో రైతు వేదిక ఆవరణలో రైతుబంధు మండల అధ్యక్షులు ఖాజా పాషా ఆధ్వర్యంలో కేజీబీవీ పాఠశాలలో స్పెషల్ ఆఫీసర్ శైలజ ఆధ్వర్యంలో మండల ఆదర్శ పాఠశాలలో ప్రిన్సిపల్ సరళ రెడ్డి ఆధ్వర్యంలో జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ప్రిన్సిపల్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో గ్రంథాలయ బంట్వారంశాఖ ఆవరణలో లైబ్రేరియన్ యాదగిరి ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సంతోష్ రాజు, ఎంపీపీ శాంతిపురం ప్రభాకర్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ సుధాకర్ గౌడ్,బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రాములు యాదవ్,ఎంపీటీసీ పద్మ,బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి అల్లాపురం శ్రీనివాస్,ప్రజా ప్రతినిధులు అధికారులు,నాయకులు, పాల్గొన్నారు.



74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-బంట్వారం
వికారాబాద్ పట్టణ పరిధిలోని విద్యుత్‌శాఖ డివిజనల్ కార్యాలయం ఆవరణలో ఘనంగా 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా సూపరిండెంటెంట్ ఆఫీసర్ జయ రాజ్ జాతీయ జెండాను ఎగరవేశారు. ఆయన మాట్లాడుతూ 24 గంటలు ప్రజల కోసం పని చేస్తున్న విద్యుత్ ఉద్యోగులను సహకరించాలని ఆయన కోరారు. డీఈ సంజీవి, టెక్నికల్ డీఈ భాను ప్రసాద్, ఏడీసత్యనారాయణ రెడ్డి, ఏఈ రాంనాథ్, సంతోష్, రాఘవేందర్, సురేష్ రెడ్డి పాల్గొన్నారు.





మండలంలో ఘనంగా గణతంత్ర వేడుకలు

నవతెలంగాణ-మర్పల్లి
మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా జరుపుకున్నారు. తహసీల్దార్ కార్యాలయం ఎదుట తహసీల్దార్ శ్రీధర్, మండల పరిషత్ కార్యాలయం ఎదుట ఎంపీపీ బట్టు లలిత రమేష్, పోలీస్ స్టేషన్ ఎదుట ఎస్సై అరుణ్ కుమార్ గౌడ్, మార్కెట్ కార్యాలయం ఎదుట చైర్మన్ శ్రీకాంత్ గౌడ్, సహకార సంఘం ఎదుట చైర్మన్ ప్రవీణ్ రెడ్డి, బీఆర్ఎస్ కార్యాలయం ఎదుట పట్టణ అధ్యక్షుడు గఫార్, బీజేపీ కార్యాలయం ఎదుట మండల అధ్యక్షుడు మల్లేష్ యాదవ్, కాంగ్రెస్ కార్యాలయం ఎదుట అధ్యక్షుడు రవీందర్, గ్రామ పంచాయతీల ఎదుట సర్పంచులు, ప్రభుత్వ కార్యాలయాల ఎదుట ఆ శాఖల అధికా రులు, పాఠశాలల ఎదుట ప్రధానోపా ధ్యాయులు, అంగన్‌వాడి సెంటర్ల ఎదుట అంగన్‌వాడి టీచర్లు, యువజన సంఘాల అధ్యక్షులు జాతీయ జెండాలను ఎగరవేశారు.





తాండూరు మండలం సంఘం కాలన్ ఇన్ చార్జి బాధ్యతగా చంద్రవంచ గ్రామంలో పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న కార్య దర్శి బాలకృష్ణ మండల ఉత్తమ పంచాయతీ అధికారిగా ఎన్నికయ్యారు. గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని గురువారం జిల్లా కలెక్టర్ నిఖిల చేతుల మీదుగా ఉత్తమ పంచాయతీ అధికారిగా ప్రశంసా పత్రాన్ని అందించారు.

నవతెలంగాణ-తాండూర్‌రూరల్

పెద్దమ్మ ఆసరా పింఛన్ వస్తుందా...

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి
- ఐదోవ రోజు కొనసాగిన ప్రగతి నివేదన యాత్ర
- యువతకు క్రికెట్ కిట్ల పంపిణీ



నవతెలంగాణ-యాచారం

పెద్దమ్మ నీకూ సీఎం కేసీఆర్ ఆసరా పింఛన్ వస్తుందా...అన్ని ప్రగతి నివేదన లో భాగంగా ఓ వృద్ధురాలిని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి అడిగారు. గురువారం యాచారం మండల పరిధిలోని తమ్మలోనిగూడ, మాల్ గ్రామాల మీదుగా ప్రగతి నివేదన యాత్ర ఐదో రోజు కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ్మలోనిగూడలో వివిధ అభివృద్ధి పనుల నిమిత్తం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి నిధుల నుంచి వెంటనే రూ.10 లక్షలను మంజూరు చేయించానని తెలిపారు. యువత క్రీడల్లో రాణించేందుకు వారికి క్రికెట్ కిట్లను అందజేసినట్టు చెప్పారు.రోడ్డుకు దగ్గరగా ప్రమాదకరంగా ఉన్న బావులను పూడ్చేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిజమైన లబ్దిదారులకు అందుతున్నాయా లేదా అని ఆరా తీసినట్టు వివరించారు. గ్రామాల్లో ఇంకా ఏమైనా చేయాల్సిన అభివృద్ధి పనులు మిగిలి ఉన్నాయని ప్రజలను అడిగి తెలుసుకోవడం జరిగిందన్నారు. వ్యవసాయ పొలంలో కూలీలు వరి నాట్లు వేస్తుండగా ప్రశాంత్ కుమార్ రెడ్డి కొద్దిసేపు రైతుగా మారి వరి నాట్లు వేయడం పలువురిని ఆకర్షించింది. వ్యవసాయ కూలీలతో కొద్దిసేపు సంక్షేమ ఫలాల గురించి అడిగి తెలుసుకోవడం జరిగిందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ చిన్నోళ్ళ జంగమ్మ యాదయ్య, పార్టీ మండలాధ్యక్షులు కర్నాటి రమేష్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ రాజేందర్ రెడ్డి, వైస్ చైర్మెన్ కారింగ్ యాదయ్య, సర్పంచులు కాలే సంతోష, ఎండీ హబీబుద్దిన్, కంబాలపల్లి సంతోష, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు తలారి మల్లేష్, శంకర్ నాయక్, పార్టీ నాయకులు యాదయ్య గౌడ్, కాలే మల్లేష్, గొరిగే ఐలయ్య, నర్సింగ్, శివయ్య, తదితరులు పాల్గొన్నారు.



మత్స్యకార సంఘం సొసైటీ సభ్యులు సురేష్ మృతి

- బాధిత కుటుంబానికి రూ.10 లక్షల ప్రభుత్వం అందజేయాలి
- ఆ సంఘం నాయకులు కొరివి సురేందర్

నవతెలంగాణ-కందుకూరు

కందుకూరు మండల పరిధిలోని ఊట్లపల్లి గ్రామానికి చెందిన సురేష్ ,మత్స్యకార సంఘం సొసైటీ సభ్యులు గురువారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కందుకూరు మండలం ముదిరాజ్ సంఘం నాయకులు, మత్స్యకార సంఘం నాయకులు అంజయ్య, ఊట్లపల్లి గ్రామానికి చేరుకుని మృతుని కుటుంబాన్ని పరామర్శించి, రూ. 10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం ఆ సంఘం యువత అధ్యక్షులు కొర్వి సురేందర్ ముదిరాజ్, మండల ఉపాధ్యక్షులు మల్లేష్ ముదిరాజ్, పెద్ద మల్లేష్ ముదిరాజులు మాట్లాడుతూ మత్స్యకార సంఘం సొసైటీ సభ్యులైన సురేష్ మృతి చెందడంతో, మృతుని కుటుంబానికి, ప్రభుత్వం వెంటనే రూ.10 లక్షలు ఆర్థిక సహాయం అందజేసి, ఆ కుటుంబాన్ని అన్ని విధాలు ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో మృతుని పిల్లల చదువుల కోసం మరింత ఆర్థిక సహాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ ముదిరాజ్ సంఘం నాయకులు మత్స్యకార సంఘ నాయకులు , పాల్గొన్నారు.

ఘనంగా ఆయిళ్ళ శంకరయ్య గౌడ్ వర్ధంతి





నవతెలంగాణ-ఆమనగల్

కడ్తాల్ మండలంలోని మైసిగండి గ్రామంలో గురువారం నిస్వార్థ ప్రజా సేవకులు ఆయిళ్ళ శంకరయ్య గౌడ్ వర్ధంతి వేడుకలు జరిగాయి. శంకరయ్య గౌడ్ కుమారుడు టీపీసీసీ కార్యవర్గ సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వర్ధంతిలో పలువురు ప్రజాప్రతినిధులు, ప్రముఖ వ్యాపారవేత్తలు పాల్గొని శంకరయ్యగౌడ్ ఘాట్ వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఎలాంటి పదవులు ఆశించకుండా శంకరయ్య గౌడ్ ప్రజలకు చేసిన నిస్వార్థ సేవలు మరువలేమన్నారు. ఈ ప్రాంతంలోనే ఉన్నత విద్యావంతునిగా పేరుపొందిన శంకరయ్య రాజ కీయాలకు అతీతంగా ప్రజలందరికీ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు అందేవిధంగా కృషి చేశారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామిక వేత్త జయప్రకాష్ జైన్, సీనియర్ నాయకులు శ్రీపాతి శ్రీనివాస్ రెడ్డి, జడ్పీటీసీ సభ్యులు జర్పుల దశరథ్ నాయక్, ఎంపీపీ కమ్లి మోత్యా నాయక్, డీసీసీబీ డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా, డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్లు రామావత్ తులసి రామ్ నాయక్, గూడూరు లక్ష్మీ నరసింహ రెడ్డి, యాచారం వెంకటేశ్వర్లు గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బీక్యా నాయక్, కొత్తూర్ మాజీ సర్పంచ్ సుదర్శన్ గౌడ్, కొత్తూర్ కౌన్సిలర్ కరుణశ్రీ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యాట నర్సింహ ముదిరాజ్, బీఆర్ఎస్ అధ్యక్షుడు కంబాలపల్లి పరమేష్, సీనియర్ నాయకులు లాయఖ్ అలి, చేగూరి వెంకటేష్, రెడ్యా నాయక్, జవాహర్ లాల్ నాయక్, కిషన్ నాయక్, రామ్ దాస్ నాయక్, హీరాసింగ్ నాయక్, ఇర్షాద్, వినోద్, కుటుంబ సభ్యులు ఆయిళ్ళ లక్ష్మమ్మ, టీపీసీసీ సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్, పద్మశ్రీ, పుల్లయ్య, పార్వతమ్మ, కరుణశ్రీ, ఉమాదేవి, రేణుకా దేవి, కల్పనా దేవి, సురేష్, రాజు, జగన్, ప్రవీణ్, శివ, ఫలనీస్, సుగంధ్ తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి బొప్పిడి ఆర్థిక సాయం



నవతెలంగాణ-ఆమనగల్

కడ్తాల్ మండలంలోని రావిచేడ్ గ్రామానికి చెందిన వెలిజర్ల పార్వతమ్మ అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందింది. విషయం తెలుసుకున్న జిల్లా ఎంపీటీసీల సంఘం కార్యదర్శి, రావిచేడ్ ఎంపీటీసీ సభ్యులు బొప్పిడి గోపాల్ గురువారం పార్వతమ్మ మృతదేహాన్ని సందర్శించి, నివాళులర్పించారు. బాధిత కుటుంబాన్నికి తనవంతు తక్షణ సహాయంగా రూ.3 వేలు ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రమేష్‌యాదవ్, మహేష్, సాయికుమార్ పాల్గొన్నారు.

పాఠశాలకు మైకు,బ్యాండ్ అందజేసిన ఉప్పల ట్రస్ట్

నవతెలంగాణ-మాడ్గుల

మండలంంలోని నాగిళ్ల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మైకు, బ్యాండ్ సెట్ అందజేశారు. గత నెలలో ఉప్పల ట్రస్ట్ ద్వారా విద్యార్థులకు క్రీడా దుస్తుల పంపిణీ సందర్భంగా పాఠశాలని సందర్శించిన సమయంలో విద్యార్థులు ఉపాధ్యాయుల కోరిక మేరకు, ఇచ్చిన మాట ప్రకారం ట్రస్ట్ చైర్మన్, తలకొండపల్లి జడ్పీటీసీ ఉప్పల వెంకటేష్ సహకారంతో అందజేసినట్టు ట్రస్టు సభ్యులు సాటు మహేష్, వడ్డమోని శేఖర్ తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అరవింద్ రెడ్డి, ఉపాధ్యాయులు శ్రీను, రాజు విద్యార్థులు పాల్గొన్నారు.



గ్రామాభివృద్ధికి ఎల్లవేళలా కట్టుబడి ఉంటా



- బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు కంటే శ్రీశైలం

నవతెలంగాణ-షాద్ నగర్

గ్రామాభివృద్ధికి ఎల్లవేళలా కట్టుబడి ఉంటానని,గ్రామాభివృద్ధియే ధ్యేయంగా కృషి చేస్తామని బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు కంటే శ్రీశైలం అన్నారు. ఫరూఖ్ నగర్ మండల పరిధిలోని చిల్కమర్రి గ్రామంలో 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు శ్రీధర్‌రెడ్డి, పాఠశాలలో విద్యార్థులకు సరైన అవగాహన నిమిత్తం ఒక టీవీ కావాలని అడగడంతో వెంటనే స్పందించిన బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు కంటే శ్రీశైలం రూ.21 వేల చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా శ్రీశైలం మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి తనవంతుగా కృషి చేస్తామన్నారు.యువత గ్రామాభివృద్ధికి తోడ్పాటును అందించాలని ఆయన కోరారు. గతంలో కూడా పాఠశాల అభివృద్ధి నిమిత్తం ఆర్థిక సహాయం అందజేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కంటే మాధవి, ఉపసర్పంచ్ సత్యనారాయణ, సింగిల్‌విండో డైరెక్టర్ చెన్నకేశవులు, ప్రధానోపాధ్యాయులు శ్రీధర్‌రెడ్డి, వార్డు సభ్యులు నరేష్, రవి, సురేష్, మాజీ సర్పంచ్ సుష్మా రెడ్డి, గ్రామ కార్యదర్శి విజయలక్ష్మి, ఎస్ఎంసి చైర్మన్ నర్సింలు, మాజీ కారోబార్ కృష్ణయ్య గ్రామస్తులు రవీందర్ రెడ్డి, బాలయ్య, నర్సింలు, శ్రీశైలం, ఆశన్న, లక్ష్మయ్య పాల్గొన్నారు.

రోడ్ థ్రిల్ బైకింగ్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-యాచారం

మండల పరిధిలోని మాల్ కేంద్రంలోని ఉన్న సెయింట్ స్టీఫెన్ స్కూల్లో 74వ గణతంత్ర వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. జెండా ఆవిష్కరణ వేడుకలు ప్రముఖ ప్రఖ్యాతి చెందిన బైకింగ్ కమ్యూనిటీ రోడ్ థ్రిల్- హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో జరిగాయి. ఈ సందర్భంగా రోడ్ థ్రిల్ బైకింగ్ కమ్యూనిటీ సభ్యులు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మన రాజ్యాంగ రూపకల్పనకు చేసిన కృషిని వివరించడం జరిగింది. ఈ వేడుకలో భాగంగా వీరు హైదరాబాద్ లోని ఉప్పల్ నుంచి తమ్మలోనిగుడంలో ఉన్న సెయింట్ స్టీఫెన్ స్కూల్ వరకూ బైక్ రైడ్ నిర్వహించి సైబర్ నేరాలపై అవగాహన కల్పించడంతో పాటు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. ఈ కార్యక్రమానికి స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీమతి సైల్వియారెడ్డి, సైబర్ క్రైమ్ ఎస్ఐ గడ్డం మల్లేష్ , స్కూల్ సిబ్బంది వెంకట రమణ , రోడ్ థ్రిల్ సభ్యులు జునేష్, మనీష్, ప్రవీణ్ పట్కర్, గోవర్ధన్, పూర్ణ చందర్, తరుణ్, టిల్లు తదితరులు



మండలంలో ఘనంగా గణతంత్ర వేడుకలు



నవతెలంగాణ-తాండూర్ రూరల్

తాండూరు మండల కేంద్రంతో పాటు మండలంలోని ప్రతి గ్రామంలో 74వ గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. తాండూర్ తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో తహసీల్దార్ చిన్నప్పల నాయుడు మండల పరిషత్ కార్యాలయావరణలో మండలాభివృద్ధి అధికారి, సుదర్శన్‌రెడ్డి సీడీపీఓ కార్యాలయావరణలో సూపర్వైజర్ నిర్మల, పశువర్ధకశాఖ ఆవరణలో ఏడీ ప్రభు రాజు, వ్యవసాయశాఖ ఆవరణలో ఏడీ రుద్రమూర్తి, మండల విద్యావనరుల కేంద్రం ఆవరణలో, మండల విద్యాధికారి వెంకటయ్యగౌడ్, మహిళా సమైక్య భవనం ఆధ్వర్యంలో ఏపీఎం ఆనంద్. ఆర్డబ్ల్యూస్ కార్యాలయావరణలో ఏడి.రమేష్ పంచాయతీరాజ్ కార్యాలయాలలో ఏడీ వెంకట రాములు, జాతీయ పథకాలను ఆవిష్కరించారు. జడ్పీటీసీ మంజుల వెంకటేశం ఎంపీపీ అనిత రవీందర్ గౌడ్ కో ఆప్షన్ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు శంషొద్దీన్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-చౌడాపూర్

చౌడాపూర్ మండలం తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో ఘనంగా 74, వ గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ...స్వతంత్ర సమరయోధుల ఆశయాలను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకొని దేశభక్తిని పెంపొందించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో మండలఅధికారులు పాల్గొన్నారు.



దుద్యాల్‌లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-దుద్యాల్

దుద్యల్ మండల్ అల్లికాన్‌పల్లిలో 74వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు రాము, వెంకట్, రాములు, విజయ్, వార్డ్‌మెంబర్ నర్సింలు, కావలి తిరుమలయ్య, కిష్టప్ప కావాలి రాములు, కావాలి చిన్నప్ప, వైస్ చైర్మన్ మేకల్ నీలప్ప, మండల ఉపాధ్యక్షుడు మిర్యాల నర్సింలు, కావాలి నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-దారూర్

మండల కేంద్రంలోని మోమిని కూర్దు గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవం వేడుకలలో విద్యార్థుల ఉపన్యాసం, నృత్యం, సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

కొడంగల్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలు



చిన్న నందిగామలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



ఘనంగా హస్నాబాద్‌లో గణతంత్ర వేడుకలు



జ్యోతిబాపూలే పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



దౌల్తాబాద్ మండల గణతంత్ర దినోత్సవ వేడుకలు



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రావులపల్లిలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



నవీన ఆదర్శ పాఠశాలలో ఘనంగా గణతంత్ర వేడుకలు వేడుకలు

నవతెలంగాణ-కొడంగల్

కొడంగల్ పలు మండలాల్లో ఘనంగా 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలను జరుపుకున్నారు.పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

బషీరాబాద్ మండలంలో ఘనంగా 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ- బషీరాబాద్

బషీరాబాద్ మండలంలో ఘనంగా 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు.



కలాన్ గ్రామంలో జెండా ఆవిష్కరిస్తున్న సీపీఐ(ఎం) జిల్లా నాయకులు ఎం శ్రీనివాస్ సర్పంచ్ సాబెర్



వైస్ ఎంపీపీ జడాల అరుణ పూర్ణ సర్పంచ్ వెంకటయ్య ప్రధానోపాధ్యాయురాలు



తాండ ప్రభుత్వ పాఠశాలలో బహుమతులు ప్రదానం చేస్తున్న సర్పంచ్



అంబేద్కర్ చౌక్ దగ్గర జెండా ఆవిష్కరించిన బిఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు జయమ్మ



కోట్‌పల్లి ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు







నవతెలంగాణ-కోట్‌పల్లి

కోట్‌పల్లి మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ అశ్వక్ రసూల్, మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, సర్పంచులు విజయ లక్ష్మి, బార్వాద్‌లో సర్పంచ్ వెంకటేష్ యాదవ్, సుందరి అనీల్, గొడ్డలి మల్లయ్య, చవాన్ కవిత మోహన్‌సింగ్, వివిధ కార్యాలయాల్లో పంచాయతీ కార్యాలయాల్లో అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.





బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-యాలాల

తాండూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు విఠల్ నాయక్ తండ్రి వాల్యానాయక్ అనారోగ్యంతో బాధపడుతు బుధవారం రాత్రి మృతి చెందారు. సీనియర్ నాయకుడు వాల్యా నాయక్ విషయం తెలుసుకున్న తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి విఠల్ నాయక్ స్వగ్రామం మండలంలోని బాణాపూర్ కు గురువారం చేరుకున్నారు. వాల్యా నాయక్ మృతదేహం పై పూల దండ వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియ జేశారు. ఎమ్మెల్యే వెంబడి తాండూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మెరుగైన సేవలకు ప్రభుత్వం కృషి

- ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

నవతెలంగాణ-షాద్‌నగర్

ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. గురువారం షాద్‌నగర్ ఏరియా ఆస్పత్రి ప్రాంగణంలో రూ.3 కోట్ల నిధులతో ట్రామ కేర్ సెంటర్ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే అంజయ్య యదవ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ మాట్లాడుతూ సకాలంలో వైద్య సేవలు అందక ఎందరో ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు. హైవేలపై ఏదో ఒక చోట ప్రమాదాలు జరిగితే, వెంటనే చికిత్స అందించేలా ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటు చేయడం గొప్ప విషయమన్నారుశ్రీన. అదే విధంగా కిడ్నీ సమస్యలు ఉన్నవారు వారానికి రెండు మూడు సార్లు డయాలసిస్ చేసుకోవాల్సిన అవసరం ఉంటుందని, పేదవారికి ఇది ఎంతో ఖర్చుతో కూడుకున్న పని కావడం వలన వారికి అందుబాటులో డయాలసిస్ సెంటర్ కూడా మంజూరు చేయడం జరిగిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రం ఎంతో



అభివృద్ధి చెందుతుందని అన్నారు. సీఎం కేసీఆర్ ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలకు దేశ వ్యాప్తంగా ప్రజలు ఆకర్షితులవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నరేందర్, జడ్పీటీసీ వెంకట్ రాంరెడ్డి, ఎంపీపీ ఖాజా ఇంద్రిస్, మున్సిపల్ వైస్ చైర్మన్ నటరాజన్, పార్టీ మండల అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్, కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, సర్పంచ్ లు తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలి

- ఎంపీపీ గౌరవరం పద్మా రెడ్డి
- మాడ్గులలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-మాడ్గుల



భారత రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని ఎంపీపీ గౌరవం పద్మారెడ్డి అన్నారు. గణతంత్ర దినోత్సవ వేడుకలు గురువారం మండలంలో ఘనంగా నిర్వహించారు. అన్ని ప్రభుత్వ,ప్రయివేట్ కార్యాలయాలు, సంస్థలలో జాతీయ జెండాలను ఎగరవేసి జాతీయ గీతాలను ఆలపించారు. మండల పరిషత్ కార్యాలయం ఎదుట ఎంపీపీ జాతీయ జెండాను ఎగరవేసి సందర్భంగా మాట్లాడారు. ప్రతి పౌరుడు రాజ్యాంగం కల్పించిన హక్కులు, బాధ్యతలను గుర్తించి సమాజంలో మెలగాలని సూచించారు. డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ అందరికీ ఆమోదయోగ్యంగా ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగాన్ని రచించడం గర్వకారణం అన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు కొత్త పాండు గౌడ్, పులికంటి లక్ష్మి, సర్పంచ్ అంబాల జంగయ్య గౌడ్, ఉపసర్పంచ్ మిద్దె రాములు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నిరంజన్, తోపాటు ఇతర ప్రజాప్రతినిధులు, తహసీల్దార్ దేవుజా నాయక్, ఎంపీడీవో రాఘవులు,ఏపిఓ వేజన్న, ఏపిఎం నరసింహ, ఏపీవో నర్సింగ్, ఇతర వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-యాచారం

74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు మండలంలో గురువారం ఘనంగా జరిగాయి. మండల రెవెన్యూ కార్యాలయం ఎదుట తహసీల్దార్ సుచరిత జాతీయ జెండావిష్కరించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఎదుట ఎంపీడీవో విజయలక్ష్మి జాతీయ జెండాను ఎగురవేశారు. పోలీస్ స్టేషన్ ఎదుట సీఐ లింగయ్య జాతీయ జెండాను ఎగురవేశారు. మండల పరిధిలోని గ్రామ పంచాయతీలు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ పాఠశాలల్లో గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేసి రాజ్యాంగ స్ఫూర్తిని కొనియాడారు. గ్రామాల్లో వివిధ పార్టీల నాయకులు, యువజన సంఘాల బాధ్యులు జాతీయ జెండాను ఎగురవేసి రాజ్యాంగ స్ఫూర్తిని కొనియాడారు.















గణతంత్ర దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-షాద్‌నగర్

షాద్‌నగర్ పట్టణంలో దళిత్ శక్తి ప్రోగ్రాం ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. భారత రాజ్యాంగ రథయాత్ర కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా దళిత్ శక్తి ప్రోగ్రాం నాయకులు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాణానికి కారణ భూతుడైన డాక్టర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వివరించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రాష్ట్ర ఉపాధ్యక్షులు అబ్దుల్ రెహమాన్, నాయకులు రాఘవేంద్ర ముదిరాజ్, రాకేష్ మహారాజ్, నరసింహ మహారాజ్, మల్లేష్ మహారాజ్, అంజి మహారాజ్, నరేష్, జయప్రసాద్, చెన్నయ్య, శివ మహారాజ్, పెంటయ్య మహారాజ్, దేవేందర్ మహారాజ్, శ్రీనివాస్ మహారాజ్, యాదయ్య పాల్గొన్నారు.



పారిశుధ్య కార్మికులకు ఘన సన్మానం

నవతెలంగాణ-ఆమనగల్

ఆమనగల్ మున్సిపాలిటీ కార్యాలయంలో గురువారం గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో భాగంగా మున్సిపాలిటీ కార్మికులను సన్మానించారు. ఇటీవల ఆమనగల్ మున్సిపాలిటీకి స్వచ్ఛ సర్వేక్షన్ నందు జాతీయ అవార్డు దక్కిన సందర్భంగా పాలక మండలి సభ్యులతో కలిసి మున్సిపల్ చైర్మెన్ నేనావత్ రాంపాల్ నాయక్, వైస్ చైర్మెన్ భీమనపల్లి దుర్గయ్య తదితరులు కమిషనర్ శ్యామ్ సుందర్ తోపాటు పారిశుధ్య కార్మికులందరినీ పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు.అనంతరం ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



రెపరెపలాడిన మువ్వన్నెల జెండా







నవతెలంగాణ-నవాబుపేట

మండల కేంద్రంలోని వివిధ గ్రామాలలో గురువారం ఘనంగా గణతంత్ర దినోత్సవం నిర్వహించారు.

నిబంధనలకు లోబడి వైద్యం అందించాలి

నవతెలంగాణ వికారాబాద్ కలెక్టరేట్



ఆర్ఎంపీలు నిబంధనలకు లోబడి వైద్యం చేయాలని వికారాబాద్ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ అన్నారు. వికారాబాద్ జిల్లా ఆర్ఎంసీ, పీఎంపీలు ఎమ్మెల్యేను గురువారం కలిసి వినతిపత్రం అందజేశారు. వారి సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పాండురంగ చారి, వికారాబాద్ నియోజకవర్గ అధ్యక్షుడు నరేందర్ రెడ్డి, పరిగి నియోజకవర్గం అధ్యక్షుడు గఫార్, కొడంగల్ నియోజకవర్గ అధ్యక్షుడు మనోజ్, తాండూరు నియోజకవర్గ అధ్యక్షుడు మగ్దుమ్ పాల్గొన్నారు.

తల కిందులుగా త్రివర్ణ పతాకం

నవతెలంగాణ-తాండూరు



తాండూరు పట్టణ కేంద్రంలో పాత తాండూర్‌లో జాతీయ జెండా తలకిందులుగా ఎగిరింది. వికారాబాద్ జిల్లా ఇన్‌చార్జి ంవెన్యూ అధికారి, తాం డూరు ఆర్డీవో అశోక్ కుమార్ జాతీయ జెండాను ఎగరవేసేటప్పుడు గమనించకుండానే ఎగరవేయడంతో జాతీయ జెండాను తల క్రిందులుగా ఎగరవే శారు. తాండూర్ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి సమక్షంలో ఈ సంఘటన జరిగింది. 74వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా మున్సిపల్ పరి ధిలోని పాత తాండూరులోని అంబేద్కర్ పార్కులో జాతీయ జెండా ఆవిష్క రణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఆర్డిఓ అశోక్ కుమార్ హాజరయ్యారు. ఎమ్మెల్యే పైలెట్ రోహిత్, మున్సిపల్ చైర్ పర్సన్ తాటికొండ స్వప్న పరిమల్, వైస్ చైర్ పర్సన్ దీప నర్సింలు మున్సిపల్ కౌన్సిలర్లు, వివిధ పార్టీల నాయకులు అధికారులు ఉన్నారు. జెండాను ఎగరవేసే సమయంలో సిబ్బంది అందించిన తాడు సహాయంతో జాతీయ జెండాను ఆర్డీవో అశోక్ కుమార్ ఎగరవేయగా పైకి వెళ్లిన తర్వాత జాతీయ జెండా తలక్రిందులుగా కనిపించింది. గమనించి వెంటనే అప్రమత్తమై జాతీయ జెండాను కిందికి సవరించిన తర్వాత మళ్లీ ఎగరవేశాలు. ఉన్నత స్థాయిలో ఉన్న అధికారి ఎమ్మెల్యే సమక్షంలో జాతీయ జెండా తలక్రిం దులుగా ఎగర వేయడం జెండాకు అవమానం జరిగినట్లే అని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

పల్లె పల్లెకూ కాంగ్రెస్

నవతెలంగాణ దోమ



మండల పరిధిలోని మైలారం గ్రామంలో గల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని దర్శించి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం "హాత్ సే హాత్ జోడో అభియాన్" యాత్రను డీసీసీ అధ్యక్షులు పరిగి మాజీ ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి ప్రారంభించారు. రాహుల్ యాత్రకు కొనసాగింపుగా హాథ్ సే హాథ్ జోడో కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రీ జ్ఞాన సరస్వతి ఆలయంలో వేడుకగా సామూహిక అక్షరాభ్యాసం

నవతెలంగాణ-యాచారం



మండల పరిధిలోని నంది వనపర్తిలో ఉన్న శ్రీ జ్ఞాన సరస్వతి ఆలయంలో చిన్నారుల అక్షరాభ్యాసం గురువారం ఘనంగా జరిగింది. హంపి పీఠాధిపతి శ్రీ విద్యారణ్య భారతి స్వామీజీ ఆధ్వర్యంలో చిన్నారుల అక్షరాభ్యాసం వేడుకగా జరిగింది. ఆలయ ఫౌండర్ సదా వెంకట్ రెడ్డి, ఆలయ మండలి సభ్యులు రాఘవేంద్ర శర్మ, శివకుమార్, జలంధర్, నిఖిల్, రమేష్, కొండూరి అంజయ్య, రామనాథ, వెంకట్ రెడ్డి, రుద్రమ్మ, అనురాధ, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



నవతెలంగాణ-మర్పల్లి

మర్పల్లి మండలం కోట్ మర్పల్లి గ్రామానికి చెందిన పాండుగౌడ్ వివాహానికి మండల నాయకులు హాజరయ్యారు.



మండల కేంద్రంలోని మోమిని కలాన్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ గ్రామ సోషల్ మీడియా అధ్యక్షుడు ముజ్జుకు బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి రాజ్‌గుప్తా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

నవతెలంగాణ-దరూర్

ఉత్తమ అధికారులకు అవార్డులు

రంగారెడ్డి కలెక్టరేట్‌లో నిర్వహించిన 74వ గణతంత్ర వేడుకల్లో వివిధ శాఖల్లో ప్రతిభ కనబరిచిన అధికారులను కలెక్టర్ అమోయ్‌కుమార్ అవార్డులను అందజేశారు.

నవతెలంగాణ-రంగారెడ్డి
ప్రాంతీయ ప్రతినిధి



అవార్డు అందుకుంటున్న డీఆర్‌వో హరిప్రియ



అవార్డు అందుకుంటున్న రెవెన్యూ ఇ సెక్షన్ ఎమ్మార్వో నాగయ్య



అవార్డు అందుకుంటున్న ఏడీ శ్రీనివాస్



అవార్డు అందుకుంటున్న కలెక్టర్ సీసీ నేహంత్



అవార్డు అందుకుంటున్న స్త్రీ, శిశు సంక్షేమ శాఖ జిల్లా అధికారి మోతీ



అవార్డు అందుకుంటున్న మున్సిపల్ వర్కర్లు



అవార్డు అందుకుంటున్న జిల్లా విద్యాశాఖ అధికారి సుశిందర్‌రావు



అవార్డు అందుకుంటున్న డీపీఆర్‌వో
కంప్యూటర్ సెక్షన్ ప్రశాంతి



5, అవార్డు అందుకుంటున్న ఇబ్రహింపట్నం ఆర్‌డీవో వెంకటచారి



అవార్డు అందుకుంటున్న
కందుకూరు ఆర్‌డీవో సూరజ్ కుమార్



అవార్డు అందుకుంటున్న డీపీఆర్‌వో అటెండర్ చందు